ప్రజాశక్తి

ఆదివారం 21 ఏప్రిల్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

సోషల్ మీడియాలో ప్రచార జోరు

ప్రత్యర్థులపై పదునైన విమర్శలు - ఫోన్ల ద్వారా ప్రజలను విసిగిస్తున్న ప్రధాన పార్టీలు

ప్రజాశక్తి-గుంటూరు సిటీ ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో గెలుపుకోసం ప్రధాన రాజకీయ పార్టీలు సోషల్‌మీడియా వేదికగా ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నాయి. గత ఎన్నికలలో సోషల్ మీడియా ప్రభావం అంతగా లేదు. ఈసారి యువ ఓటర్లు లక్ష ల్లో ఉన్నారు. ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటోంది. యువత ప్రత్యేకంగా వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ తో పాటు వివిధ పార్టీల వాట్సప్ గ్రూప్‌ల ద్వారా తమ పార్టీకి చెందిన నాయకులమీద అభిమానం కురిపిస్తూ ప్రత్యర్థుల పార్టీల మీద బురదజల్లే కార్యక్రమం చేపట్టారు. టిడిపి ఫోన్ల ద్వారా ఒక నిమిషం పాటు రికార్డింగ్ పాటలు పెడుతూ మీకు నచ్చితే ఒకటి నొక్కాలని సాంకేతికంగా సంబంధిత ఓటరు తమకు అనుకూలమో...కాదో..? నిర్ధారించుకుంటోంది. ఒక వేళ ఫోన్ ఆన్సర్ చేయకపోతే పదేపదే చేస్తున్నారు. టిడిపికి అనుకూలంగా సంబంధిత వ్యక్తి ఒక్కటి నొక్కే దాకా వెంటపడుతూ పదేపదే ఫోన్లు చేసి విసిగిస్తున్నారు. జరుగు...జరుగు జగన్... కుర్చి ఖాళీ చేయాలంటూ తెలంగాణ యాసతోఒక పాటను పదేపదే విన్పిస్తున్నారు. బిజిగా ఉంటున్న ప్రజలకు, ఉద్యోగులు, వ్యాపారులకు ఈ ఫోన్లు చికాకు తెప్పిస్తున్నాయి. ఒకే నెంబరుకు ఎక్కువ సార్లు ఈ కాల్స్ వస్తున్నారు. ఛత్తీస్‌గఢ్, ఛండీఘర్ కేంద్రంగా ఉన్న ఈ నెంబర్ల ద్వారా ఎక్కువగా సిఎం జగన్‌కు వ్యతిరేకంగా చంద్రబాబుకు అనుకూలంగా ఫోన్ కాల్స్‌వస్తున్నాయి. వీటిపై పోలీసులు దృష్టి సారించడంలేదు.

మీడియా మానిటరింగ్ కమిటీ పేరుతో ప్రింట్, ఎలక్ట్రానిక్‌మీడియాపై అనేక ఆంక్షలు అమలు చేస్తున్నా ఎన్నికల అధికారులు సోషల్ మీడియాపై ఎటువంటి నియంత్రణ అమలు చేయకపోవడం వల్ల అభ్యర్థులు తమ ప్రచారం అంతా సోషల్ మీడియాలో ఎక్కువగా చేసుకుంటున్నారు.ఇందుకోసం ఎక్కువగా ఖర్చు చేస్తున్నా ఈ ఖర్చును నమోదుచేయడంలేదు. అలాగే మీడియాలో ఎడ్వటైజ్‌మెంట్లపై ఆంక్షలు విధించిన ఎన్నికలకమిషన్ సోషల్ మీడియాలో కుప్పలు

2లో

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

మాట్లాడుతున్న పాశం రామారావు

ప్రజాశక్తి-గుంటూరు

దేశంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. నగరంలోని బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఇండియా బ్లాక్ తరపున గుంటూరు పార్లమెంటు, గుంటూరు తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థుల పరిచయ కార్యక్రమం శనివారం నిర్వహించారు. సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామారావు మాట్లాడుతూ రైతులు, కార్మికులు, శ్రామిక మహిళల హక్కుల పరిరక్షణ కోసం వామపక్షాలు అండగా నిలబడ్డాయని, కమ్యూనిస్టుల భూ పోరాటాల ద్వారా పేదలు అవాసాలను ఏర్పరచుకున్నారని అన్నారు. గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో సిపిఐ, సిపిఎం అభ్యర్థులకు ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారని అన్నారు. యుపిఎ హయాంలో కమ్యూనిస్టుల చొరవతోనే ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టాలు వచ్చాయని గుర్తుచేశారు. ఇండియా బ్లాక్ అభ్యర్థులకు అన్ని ప్రాంతాల్లో విశేష ఆదరణ లభిస్తోందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ ముస్లిములను మినహాయిస్తూ చేసిన పౌరసత్వ సవరణ చట్టం దేశ పౌరులందరికీ ప్రమాదంగా మారనుందని తెలిపారు. మైనార్టీలపై దాడులను ఖండించాలని, రాజ్యాంగబద్ధంగా దేశ ప్రజలకు కల్పించబడిన హక్కులను రక్షించుకోవాల్సిన ఆవసరం ఉందని చెప్పారు. గుంటూరు తూర్పు కాంగ్రెస్ అభ్యర్థి మస్తాన్‌వలి మాట్లాడుతూ పౌరసత్వ చట్టంలో ముస్లిములను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. బిజెపి హయాంలో రాజ్యాంగ ప్రజాస్వామిక విలువలను తుంగలో తొక్కుతున్నారని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐలు రాష్ట్ర అధ్యక్షులు నర్రా శ్రీనివాసరావు, సిపిఎం నగర నాయకులు కె.శ్రీనివాస్, షేక్.ఖాశింషహీద్, ఎస్.కార్తీక్, ఎల్.అరుణ, షేక్ ఖాశింవలి, బి.సత్యనారాయణ, సిపిఐ నగర కార్యదర్శి కోటా మాల్యాద్రి పాల్గొన్నారు.

గుంటూరు పార్లమెంట్‌కు ఐదు నామినేషన్లు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి శనివారం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి నుండి మొహ్మద్ ఖాజా మోయినుద్దీన్ చిష్టీ పాషా, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుండి సయ్యద్ సైదా, ఇండియన్ లేబర్ పార్టీ తరుపున డాక్టర్ రాజేష్ ఆర్.విజయ్‌కుమార్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా కాసు యేసురెడ్డి, మరొక ఇండిపెండెంట్ అభ్యర్థి వెంకటరమణ బోయపాటి నామినేషన్లు వేశారు. దీంతో ఇప్పటి వరకూ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి మొత్తం 11 నామినేషన్లు దాఖలయ్యాయి. జిల్లా కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్‌రెడ్డికి నామినేషన్ పత్రాలు అందజేశారు.

రూ.2,37,550ల నగదు, లిక్కర్ సీజ్

ప్రజాశక్తి-గుంటూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి జిల్లాలో ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు శనివారం నిర్వహించిన తనిఖీల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలో రూ.6300 విలువగల 7.56 లీటర్ల లిక్కర్, 5,250 విలువ గల 6.3 లీటర్ల లిక్కర్, మంగళగిరి నియోజకవర్గ పరిధిలో రూ.1,60,000 నగదు, తాడికొండ నియోజకవర్గ పరిధిలో రూ.66 వేల నగదు సీజ్ చేశారు. ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి వరకూ మొత్తం రూ.2 కోట్ల 26 లక్షల 65 వేల 960 విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులు సీజ్ చేశారు.

దుగ్గిరాలలో ప్రచారం

5 లో

మతోన్మాద బిజెపి కూటమిని, వైసిపిని ఓడించండి

- ఇండియా వేదిక అభ్యర్థుల్ని గెలిపించండి - సిపిఎం శ్రేణుల విస్తృత ప్రచారం
- రేపు జొన్నా శివశంకరరావు నామినేషన్ జయప్రదం చేయాలని పిలుపు

అభ్యర్థుల ఖర్చులపై తరచూ నివేదించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమావేశంలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా ఎన్నికల అధికారి ఎల్.శివశంకర్

ఎన్నికలలో అభ్యర్థుల రాజకీయ పార్టీల ఖర్చులు వివరాలను సంబంధిత రిజిస్టర్లలో ఎన్నికల నియమావళి నిబంధనల ప్రకారం నమోదు చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు గౌతమన్, జోసఫ్ జార్జ్ చెప్పారు. శనివారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో అసిస్టెంట్ ఎక్స్‌పెండీచర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు గౌతమన్, జోసఫ్ జార్జి మాట్లాడుతూ నిబంధన మేరకు

2లో

శ్రద్ధాంజలి

కీ॥శే॥ బొగ్గవరపు వీరయ్య గారు

మరణం : 07-04-2024

మా అందరి ఉన్నతికై శ్రమించి ఆప్యాయత అనురాగాలు పంచి,
మాకు మార్గదర్శకుడిగా, ఆదర్శమూర్తిగా మా అందరి హృదయాలలో నిలిచిన
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్ధిస్తూ....
అశ్రునయనాలతో....

కుమారుడు : బొగ్గవరపు అంకమ్మరావు
మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ : ది.21-04-2024 ఆదివారంనాడు పల్నాడుజిల్లా, చిలకలూరిపేటలోని మా స్వగృహములోను తదుపరి ప్రత్తిపాటి గార్డెన్స్ నందు జరుగును. కావున తెలియపరచడమైనది.

ఎస్సీ వర్గీకరణ టిడిపి తోనే సాధ్యం : కన్నా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సబ్ ప్లాన్ నిధులను నవరత్నాలకు మళ్లించిన జగన్‌కు ఓటు అడిగే హక్కు లేదని ఎన్‌డిఎ కూటమి తరుపున సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి టిడిపి ప్రజావేదికలో మాదిగలతో శనివారం ఆయన సమావేశమయ్యారు. మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ టిడిపితోనే సాధ్యమన్నారు. ఎంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం దళితులను మోసం చేసిందన్నారు. దళితుల అభ్యున్నతి కోసం టిడిపి మేనిఫెస్టోలోని అన్ని పథకాలు అమలు చేస్తామని చెప్పారు. ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా కన్నా లక్ష్మీనారాయణను గెలిపించాలని కోరారు. తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పి.మాణిక్యాలరావు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.సురేష్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రెంటపాళ్లలో శ్రీకృష్ణదేవరాయలు, కన్నా లక్ష్మీనారాయణ శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరికి గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ఎన్‌డిఎ కూటమితోనే సాధ్యమనిన్నారు.

బెల్లంకొండలో భాష్యంప్రవీణ్ భార్య ప్రచారం

ప్రజాశక్తి - బెల్లంకొండ

ఎన్‌డిఎ కూటమి తరుపున పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ గెలుపు కోసం ఆయన కుటుంబీకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. మండల కేంద్రమైన బెల్లంకొండలో ప్రవీణ్ భార్య లావణ్య, సోదరుని భార్య దీప్తి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. సూపర్‌సిక్స్ పథకాలపై కరపత్రాలు పంపిణీ చేశారు.

వైసిపి రాజకీయాల్లో బీసీలు బలిపశువులు

ప్రజాశక్తి - అచ్చంపేట

తన స్వార్థ రాజకీయాల కోసం బలహీన వర్గాలపై కక్ష సాధింపు చర్యలకు జగన్ పాల్పడుతున్నారని తెలుగు మహిళ పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షులు చల్ల అనుపకళ విమర్శించారు. శనివారం ఆమె అచ్చంపేటలో విలేకర్లతో మాట్లాడుతూ గులకరాయితో దాడి చేశారంటూ బలహీన వర్గాలు చెందిన వడ్డెర యువకులను అక్రమ అరెస్టు చేశారని, కష్టజీవులు, కూలినాలు చేసుకునే వడ్డెర యువకులను స్వార్థంతో స్థానిక రాజకీయాలకు బలిపశువులను చేస్తున్నారని అన్నారు. ప్రజాధరణ కోల్పోయిన వైపిపి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలను భయభ్రాంతానికి గురిచేసి వారివైపు తిప్పుకోడానికి, తద్వారా అధికారాన్ని మళ్లీ పొందడానికి కుట్ర పన్నుతోందని, ఈ ఆలోచనలన్నీ జగన్‌మోహన్‌రెడ్డివేనని అన్నారు. పోలీసులు అదుపులోఉన్న దుర్గారావును నేటికీ వారి కుటుంబ సభ్యులకు చూపించకపోవడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. బీసీలపై జరుగుతున్న కుట్రలను ప్రతిఘటించి జగన్‌కు గుణపాఠం చేప్పే సమయం త్వరలోనే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికే బీసీల మద్దతు ఉంటుందని చెప్పారు.

అగ్ని మాపక వాహనాలొచ్చేలాగా ఇలా చేయండి..

నివారణ, నియంత్రణపై ప్రజలకు అవగాహన - వారోత్సవాల ముగింపు

ప్రజాశక్తి - నరసరావుపేట

కొద్దిరోజులుగా నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సావాలు శనివారం ముగిశాయి. చివరిరోజు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని అగ్నిమాపక కేంద్రంలో పట్టణంలోని గ్యాస్ కంపెనీలు, పెట్రోలు బంకులు, సినిమా హాళ్లు, షామింగ్ మాల్స్, వాహన షోరూంల సిబ్బందికి, విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అక్కడున్న పరిస్థితులకు అనుగుణంగా తక్షణమే ఎలా స్పందించాలో అగ్నిమాపక సిబ్బంది డెమోద్వారా వివరించారు. పల్నాడు జిల్లా అగ్నిమాపక అధికారి ఎస్.శ్రీధర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి అగ్నిమాపక కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎదుర్కోవాల్సిన విధానంపై కేంద్రం అధికారి ఎంవీ సుబ్బారావు వివరించారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక వాహనం వచ్చేలోపు ప్రాథమికంగా ఏ విధంగా మంటలను ఆర్పాలో డెమో ద్వారా సిబ్బంది అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మన్‌లు షేక్ గౌస్, ఆర్ హుస్సేన్, ఎ.శ్రీనివాసరావు, సాగర్‌బాబు, రామకృష్ణ, శ్రీనివాసరావు, మోహన్‌బాబు, మహేంద్రరెడ్డి, రమణ నాయక్, సుభాని, బాజీ, నాగేశ్వరరావు, గోవిందు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఖర్చులపై తరచూ నివేదించాలి

(మొదటి పేజీ తరువాయి)

రేట్ కార్డులలో ఉన్న రేట్లను పరిగణించాలని, ఎప్పటికప్పుడు నివేదికలను సిద్ధం చేయాలని తెలిపారు. గత మూడు రోజుల నుంచి నియోజకవర్గాల పరిశీలనలో భాగంగా తమ దృష్టికి వచ్చిన పలు అంశాలను చర్చించారు. జిల్లా ఎన్నికల అధికారి, పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ ఎన్నికల విధులలో అలసత్వం వహించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చీరలు, టీ షర్ట్‌లు, ఇతరవస్తువుల పంపిణీలకు అనుమతులు ఇవ్వవద్దని అన్నారు. ఈ సందర్భంగా ఎక్స్‌పెండీచర్ అధికారి బాలసుబ్రమణ్యం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమ వివరాలను వివరించారు. నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సుమిత్ కుమార్, సహాయ వ్యయ పరిశీలకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో ప్రచార జోరు

(మొదటి పేజీ తరువాయి)

కుప్పలుగా ఎడ్వటెజ్‌మెంట్లు వేస్తున్నాపట్టించుకోవడం లేదు. ప్రతి అభ్యర్థి సోషల్ మీడియాలో రూ.లక్షలు కుమ్మరించి తమకు అనుకూలంగా, ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ప్రచారం చేసుకుంటున్నారు. ఇందుకోసం ప్రతి అభ్యర్థి ఒక నెట్ వర్కును ఏర్పాటు చేసుకున్నారు. దీనిపై ఎటువంటి నియంత్రణ ఉండటం లేదు. నియంత్రణకు ఎటువంటి నియామావళీ, నిబంధనలూ లేవు. ఫేక్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్,వాట్సాప్ వంటి వేదికల ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నారు. కొందరు అభ్యర్థులు నామినేషన్లకు వాయిస్ మెసెజ్‌ల ద్వారా అర్ధరాత్రి సందేశాలు పంపుతున్నారు. ఒక నంబరు నుంచి మరొకరు ఫేక్ ఖాతాలను తెరిచి ప్రత్యర్థులను ఇబ్బందిపేట్టేలా ప్రచారం కొనసాగిస్తున్నారు. సామాజిక మాద్యమాలపై నిఘా పెట్టామని అధికారులు చెబుతున్నా ప్రజలను విసిగిస్తున్న ఫోన్ కాల్స్, వాయిస్ మెసెజ్‌లు, పాటలపై నియంత్రణ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పలుచోట్ల చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది ప్రభుత్వంపై అసంతృప్తితో రగిలిపోతున్న అనేక మంది టిడిపి వైపు చూస్తున్నారని, రానున్న ఎన్నికల్లో నరసరావుపేట పార్లమెంట్ స్థానంతో పాటు 7 అసెంబ్లీ స్థానాల్లో టిడిపి జెండా ఎగురవేయడం ఖాయమని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని టిడిపి జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా శ్రేణుల సమక్షంలో కేక్‌కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసిపిని ప్రజలు నిజంగానే ఒక్క చాన్స్ కే పరిమితం చేస్తారని, ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ఓడిపోతుందని అన్నారు. ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు తెలుగువారు ఉన్న ప్రతి ప్రాంతంలో జరుపుకుంటున్నారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాజధాని నిర్మాణం, పోలవరం, నకరికల్లు వద్ద పెన్నా-గోదావరి ఎత్తిపోతల పథకం, పరిశ్రమల స్థాపన యువతకు ఉపాధి అవకాశాలు టిడిపి ద్వారానే సాధ్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు జి.కోటేశ్వరరావు, వి.సాంబశివరెడ్డి, వి.సింహాద్రి యాదవ్, డాక్టర్స్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, కె.బాజీచౌదరి, ఎన్.శౌరయ్య, కె.రంగారావు, కె.కిరణ్, జి.జనార్ధన్‌బాబు, జి.పూర్ణచంద్రరావు, ఎం.షరీఫ్, ఆర్.జగ్గారావు, కె.కోటిరెడ్డి, కె.హనుమంతరావు, మీరావాలి రఫీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

నిజమైన పేదల పక్షపాతి, సంక్షేమసారథి చంద్రబాబు మాత్రమే అని ఎన్‌డిఎ కూటమి తరుపున వినుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు భార్య, శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ లీలావతి అన్నారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా మండలంలోని విఠంరాజుపల్లి వద్ద ఉన్న చెవిటి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. అనంతరం పిల్లలకు ఆమె భోజనం వడ్డించారు. టిడిపి అధికారంలోకి రాగానే వికలాంగుల పింఛనను నెలకు రూ.6 వేలు చేస్తామని చంద్రబాబు హామీనిచ్చారని చెప్పారు. టిడిపి కార్యాలయంలో జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు.

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక టిడిపి కార్యాలయంలోచంద్రబాబు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఎన్‌డిఎ కూటమి తరుపున మాచర్ల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి కేక్‌ను కట్ చేశారు. నిరంతరం భవిష్యత్ తరాల గురించి, రాష్ట్ర అభివృద్ధి ప్రగతి గురించి ఆలోచన చేసే చంద్రబాబును సిఎంను చేయాలన్నారు. నాయకులు కె.దుర్గారావు, బి.శ్రీనివాసరావు, వై.కేశవరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నాదెండ్ల

మండల కేంద్రమైన నాదెండ్లలోని టిడిపి నాయకులు ఎన్.హరిబాబు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కేక్‌ను ఎన్‌డిఎ కూటమి తరుపున చిలకలూరిపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పత్తిపాటి పుల్లారావు భార్య వెంకట కుమారి, కుమారుడు శరత్ కట్ చేశారు. ఎన్.సదాశివ రావు, బి.సత్యనారాయణ, ఎన్.కోటేశ్వరరావు, వి.వెంకటే శ్వర్లు, వి.బసవయ్య, శ్రీనివాసరెడ్డి, శరత్, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

స్థానిక డౌన్ మార్కెట్‌లో టిడిపి నాయకులు కేక్‌ను కట్ చేశారు. ఈ ఎన్నికల్లో టిడిపి గెలిచి చంద్రబాబు సిఎం అవుతారని ఆకాంక్షించారు. బి.వెంకటేశ్వర్లు చౌదరి, వెంకటేశ్వర్లు, ఎం.అప్పలరాజు, సత్తిబాబు, సిహెచ్ అప్పలరాజు, ఎ.కోటయ్య, పవన్ కుమార్, బాలస్వామి, చరణ్, ఆర్.శ్రీను, శివ, షాజీర్, ఏసు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్థానిక టిడిపి కార్యాలయంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఎన్‌డిఎ కూటమి తరుపున గురజాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు కేక్‌ను కట్ చేశారు. యు.నాగమల్లికార్జున రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని జానపాడుకు చెందిన 120 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. వీరికి యరపతినేని శ్రీనివాసరావు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

జంగా తీరు దారుణం : అనిల్ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నిత్యం బిసి హక్కుల గురించి మాట్లాడే ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి బిసికి టిక్కెట్ ఇస్తే జీర్ణించు కోలేకపోవడం దారుణం అని వైసిపి నర్సరావుపేట లోక్‌సభ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ అన్నారు. శనివారం రాత్రి దాచేపల్లిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలోఆయన ప్రసంగించారు. పెద్దన్నలా ఉండి నాచేయి పట్టి నడిపించాల్సిన జంగా కృష్ణమూర్తి నా ఓటమిని కోరుకోవడంపై బిసిలు ఆలోచించాలని కోరారు. బిసిలకు టిక్కెట్‌ఇస్తే తనకు అన్యాయం జరిగిందని జంగా టిడిపిలోకి వెళ్లడం ఏ సామాజిక న్యాయం అన్నారు. తాను ఎప్పుడూ జంగా అభివృద్ధిని కోరుకున్నానని తెలిపారు. బిసి హక్కుల గురించి మాట్లాడే నైతిక హక్కును ఆయన కోల్పోయారని చెప్పారు.

కరపత్రాలు పంచుతున్న మనోహరం

బుర్రిపాలెంలో మనోహరం ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-తెనాలి :ఎన్నికల ప్రచారం రోజురోజుకూ ఊపందుకుంటోంది. జనసేన, టిడిపి, బిజెపి కూటమి తెనాలి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి నాదెండ్ల మనోహర్ తరఫున ఆయన సతీమణి డాక్టర్ మనోహరం బుర్రిపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మనోహర్ హాయంలో తెనాలిలో జరిగిన అభివృద్ధిని, ఎన్నికల్లో కూటమిగా ఏర్పడటానికి గల కారణాలను, కూటమి అధికారం లోకి వస్తే తెనాలి అభివృద్ధి ప్రణాళికను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. మనోహర్‌తో పాటు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను కూడా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పట్టణంలోని 23, 24 వార్డులలో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి తెనాలి అభివద్ధి ప్రణాళికను వివరించారు. ఎమ్మెల్యే గా తనను, ఎంపిగా డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు.

టిడిపి నాయకుని మృతి

ప్రజాశక్తి - దుగ్గిరాల : మండల కేంద్రం దుగ్గిరాలలోని యాదవపాలేనికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు తుల్లిమిల్లి ఉమామహేశ్వరరావు (52) శనివారం మృతి చెందారు. కొద్దికాలం అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందారు. అతనికి భార్య ఒక కుమారుడు ఉన్నారు. పంచాయతీ బోర్డు మెంబర్గా, టిడిపి గ్రామ అధ్యక్షుడిగా పని చేశారు. ఆయనకు పలువురు టిడిపి నాయకులు నివాళు లర్పించారు.

వైసిపి రెబల్ ఎంపీ అభ్యర్థిగా యేసురెడ్డి నామినేషన్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పార్లమెంటు స్థానానికి వైసిపి రెబల్ అభ్యర్థిగా ప్రత్తిపాడు మండలం మల్లాయపాలేనికి చెందిన కాసు యేసురెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. శనివారం కలెక్టర్ వేణుగోపాలరెడ్డికి ఆయన నామినేషన్ పత్రాలు అందజేశారు. వైసిపి రెబల్ అభ్యర్థిగా బరిలో దిగుతున్నట్టు ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాల్లోని అసంతప్తులను ఏకతాటిపైకి తెచ్చి వైసిపిని ఓడించేలా పని చేస్తామని యేసురెడ్డి అన్నారు.

పలు గ్రామాల్లో వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రచారం

ప్రజాశక్తి - తెనాలి

ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివద్ధి వైసీపీతోనే సాధ్యమని ఆ పార్టీ గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా తెనాలి నియోజకవర్గ పరిధిలో జాకీర్ హుస్సేన్ నగర్ నుంచి హాఫ్‌పేట, కాజీపేట, కొలకలూరులో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌తో కలిసి శనివారం రాత్రి రోడ్ షో నిర్వహించారు. జాకీర్ హుస్సేన్ నగర్లో తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి రోడ్ షో ప్రారంభించారు. ఈ సందర్భంగా రోశయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ సారథ్యంలో ఎన్నికల హామీలన్నింటిని నెరవేర్చిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ కుల మతాలకు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలలో అర్హులైన ప్రతి లబ్ధిదారు ఇంటికి సంక్షేమాన్ని అందించామన్నారు. ప్రజాసంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. రోడ్డు షోలో జడ్పిటిసి పిల్లి ఉమా ప్రణతి, ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు, మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, ప్రసాదం సురేష్, పి బాల గురవమ్మ, పి అనిల్ కుమార్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

నూరిఫాతిమా ప్రచారం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ నూరి ఫాతిమా శనివారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 5వ వార్డులో నెహ్రూ నగర్ రైల్వే గేటు నుంచి గణేష్ రావు వీధీ, మంగళ బావి సత్రం , శనక్కాయ ఫ్యాక్టరీ రోడ్డు వరకు సిద్ధం అంటూ గుంటూరు ఎంపి అభ్యర్థి కిలారి రోశయ్యతో కలసి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరువురు గడప గడపకు తిరిగి స్థానిక ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా నూరిఫాతిమా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు ఉన్నత స్థాయిలో ఉండాలంటే రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని గుంటూరు తూర్పులో తనని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ యట్ల రవి, వైసిపి నాయకులు పసుపులేటి రామయ్య, పోతురాజు శ్రీనివాస్ ,దుర్గాప్రసాద్ డి.పి లోక ,ఇజ్రాయిల్ ,వెంకట్ , వెంకట్ రెడ్డి మునిరత్నం ,లక్ష్మీ, పల్లా శ్రీనివాస్, రాంబాబు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో జిల్లా అధికారి తనిఖీ

ప్రజాశక్తి - పొన్నూరు

సాధారణ తనిఖీల్లో భాగంగా 25 వార్డు పాత పొన్నూరు లోని గ్రంథాలయాన్ని గుంటూరు జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సుబ్బారత్తమ్మ సందర్శించారు. గ్రంథాలయంలో అన్ని వసతులు బాగున్నాయని రికార్డులు పరిశీలించి అన్ని బాగున్నాయనిద్దరించుకొని గ్రంథాలయఅధికారి అయిన కృష్ణమోహన్‌ను అభినందించారు. ఈ ఇంటర్నెట్ యుగంలో ప్రజలు గ్రంథాలయానికి వచ్చి రావటం లేదని గ్రంథాలయంలో ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పించిన ప్రజలు ఇంటర్నెట్ కే మగ్గుచూపుతున్నారని అన్నారు. ఎన్నో విలువైన పుస్తకాలు విజ్ఞానం పెంచుకోవడానికి గ్రంథాలయానికి రావాలని గతంలో గ్రంథాలయంలలో పాఠకులతో కళకళలాడుతూ ఉండేవని చెప్పారు. పొన్నూరు గ్రంథాలయ అధికారి కృష్ణమోహన్ మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులు ఐదో తరగతి నుండి గ్రంథాలయంలో బుక్స్ చదవటం అలవాటు చేసుకుంటే ఎంతో విజ్ఞానం వివేకం మానవతా విలువలు నేర్చుకుంటారని సూచించారు.

గుంటూరు తూర్పు, పశ్చిమలో ఏడు నామినేషన్లు

ప్రజాశక్తి-గుంటూరు :గుంటూరు తూర్పు నియోజకవర్గానికి శనివారం నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయి. రిటర్నింగ్ ఆఫీసర్ కీర్తి చేకూరికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి నుండి షేక్.ఆరిఫ్, ఇండిపెండెంట్ అభ్యర్థులు వహీద్ షకీల్ అహ్మద్, సిలార్ షేక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి నుండి షేక్.అల్తాఫ్ నామినేషన్లు వేశారు.

పశ్చిమ నియోజకవర్గానికి మూడు నామినేషన్లు..

గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయి. వైసిపి నుండి విడదల రజని రెండు సెట్ల నామినేషన్లు వేశారు.అలాగే గల్లా రామచంద్రరావు తరపున నాగేశ్వరరావు ఆళ్ల, గల్లా మాధవి తరపున గూడురు రామకోటేశ్వరరావు నామిషన్లు వేశారు.

49 మందిపై బైండోవర్ కేసులు

ప్రజాశక్తి-ఈపూరు :సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా ఈపూరు, అంగలూరు, కొచ్చర్ల గ్రామాలలో 49 మంది వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై షేక్ మొహమ్మద్ ఫిరోజ్ శనివారం తెలిపారు. ఎన్నికలలో ఎటువంటి గొడవలలో పాల్గొనకుండా ఉండేలా రెండు లక్షలు పూ చికత్తు బాండు పై సంతకాలు చేయించుకొని తాసిల్దార్ బి దిలీప్ కుమార్ సమక్షంలో బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టు, బాపట్ల

SOP No. 12/2024

Between :
Shaik Mohammed IRSHAD .... Petitioner
Vs
1) The Manager, Western Hatcheries Limited, Registered Office : Venkateswara House, S.No. 114/A/2, Pune.
2) Shaik Moqtyarunnisa Sultan
3) Shaik Mohammed Imran
4) Shaik Saniya .... Respondents

పై తెలిపిన కోర్టులో పిటీషనరు సక్సెషన్ సర్టిఫికెట్ కొరకు పిటీషన్ దాఖలు చేసినారు. సదరు పిటీషన్‌లో Late Shaik Mohammad Khaja గారికి రావలసిన Venkys India Limited Shares పై వాదులు / పిటీషనర్స్ Late Shaik Mohammad Khaja గారికి పిటీషనర్ లీగల్ హైయర్స్ అని Late Shaik Mohammad Khaja గారు ది. 25-10-2021 చనిపోయినాడని అతనికి రావలసిన షేర్స్ తీసుకొనుటకు Late Shaik Mohammad Khaja గారికి పిటీషనరు వారసుడని సక్సెషన్ సర్టిఫికెట్ కొరకు పై కోర్టులో పిటీషనరు SOP No. 12/2024 దాఖలు చేసినారు. సదరు పిటీషన్‌పై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు వున్న యెడల ది. 27-4-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, మీ లాయరుగారి ద్వారా గానీ పై కోర్టులో మీకు అభ్యంతరములు తెలియజేయవలెను. లేనియెడల పిటీషనరుకి అనుకూలంగా తీర్మానించబడును.

వాయిదా : 27-4-2024

ఇట్లు
Magbul Baig, B.A., B.L.,
Advocate, Ponnuru,
Guntur Dist.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో

క్రెడిటార్ ఐ.పి. నెం. 2/2023

బిట్వీన్:
కూనం అంజమ్మ ..... పిటీషనర్
ఎదిరి
గోలి శ్రీనివాసులు @ శ్రీనివాసరావు మరియు ఇద్దరు ...రెస్పాండెంట్లు

టు : ఆర్ నెం.1 : గోలి శ్రీనివాసులు @ శ్రీనివాసరావు, తండ్రి : సుబ్బారావు, హిందూ, వయస్సు 45 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 25-334/1, సుబ్బయ్యతోట, ఈగల్ బిర్యానీపాయింట్ వెనుక, చిలకలూరిపేట టౌన్, పోస్టు మరియు మండలం, పల్నాడుజిల్లా.
చిలకలూరిపేట Prl. Jr. Civil Judge, Court

పై నెంబరు పిటీషన్‌లో మొదటి రెస్పాండెంటు అయిన మీకు చేరని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిఇమత్తం ది. 02-05-2024న వాయిదా అయివున్నది. కావున ఆ రోజున ఉదయం 10-30 గం.లకు మీరు పై కోర్టులో హాజరుపడి మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో మీ పరోక్షము లో పిటీషన్ తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 02-05-2024

బి.కోటేశ్వరరావు,
అడ్వకేట్, చిలకలూరిపేట.
సెల్ : 9247108695

వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

ఘనంగా కెఎల్‌పి యుకెజి గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి స్కూల్లో యుకెజి గ్రాడ్యుయేషన్ డే శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీస్తే భవిష్యత్‌లో ఉన్నతంగా రాణిస్తారని అన్నారు. ప్రిన్సిపాల్ వై.రథినీచౌదరి, ఎఒ కె.వెంకటరావు ప్రసంగించారు. అనంతరం యుకెజి విద్యార్థులకు డాక్టర్ కృష్ణప్రసాద్ సర్టిఫికెట్లు అందచేశారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక, విజ్ఞాన ప్రదర్శనలు అలరించాయి.

కొండవీడులో అనవేమారెడ్డి కాంస్య విగ్రహం

ప్రజాశక్తి-గుంటూరు

కొండవీడు కోటలో రెడ్డిరాజు అనవేమారెడ్డి 13 అడుగుల కాంస్య విగ్రహాన్ని కొండవీడు కోట అభివృద్ధి కమిటీ రూ.12 లక్షల వ్యయంతో కోటలో నాలుగు రోడ్ల కూడిలో ఏర్పాటు చేసింది. గతంలో ఉన్న 9 అడుగుల ఫైబర్ మెటీరియల్‌తో కూడిన అనవేమారెడ్డి విగ్రహానికి పగుళ్ల రావటంతో దాని స్థానంలో శాశ్వతంగా కాంస్య విగ్రహం ఏర్పాటు చేశారు. దిమ్మెకు మూడువైపులా అనవేమారెడ్డి పాలనా విశేషాలను తెలియజేస్తూ, తెలుగు, ఇంగ్లీషులో శిలాఫలకాలు ఏర్పాటు చేశారు. ఓటమి ఎరుగని ధీరుడిగా, ప్రజారంజకంగా క్రీస్తు శకం 1364 నుండి 1386 వరకూ పాలించిన కారణంగా కొండవీడులో కాంస్య విగ్రహం ఏర్పాటు చేసినట్లు కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి తెలిపారు.

మూడో రోజు నామినేషన్లు నిల్

ప్రజాశక్తి తెనాలి : సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో మూడో రోజు శనివారం నామినేషన్లు దాఖలు కాలేదు. ఈనెల 18 నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి నామినేషన్లు స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. మొత్తం మూడు రోజుల నామినేషన్ల ఘట్టంలో ఇప్పటివరకు మూడు నామినేషన్లు మాత్రమే దాఖలు అయ్యాయి. బహుజన సమాజ్ పార్టీ, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా, జై భారత్ పార్టీల తరఫున అభ్యర్థులు ఈనెల 19న నామినేషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే.

మంగళగిరిలో మొత్తం 21 నామినేషన్‌లు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి మూడు రోజుల్లో 21 నామినేషన్లు దాఖలు చేసినట్లుగా రిటర్నింగ్ అధికారి జి రాజకుమారి శనివారం తెలిపారు. శనివారం నవతరం పార్టీ తరపున రావు సుబ్రహ్మణ్యం మూడు సెట్ల నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. మొత్తంగా 15 మంది, 21 నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని తెలిపారు.

ప్రచారంలో సిపిఎం, కాంగ్రెస్ కార్యకర్తలు

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మతతత్వ బిజెపిని, దానితో జతకట్టిన టిడిపి, జనసేన, తొత్తుగా వ్యవహరించే వైసిపిని ఓడించాలని, ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్, సిపిఎం శ్రేణులు శనివారం ప్రచారం చేపట్టాయి. మండలంలోని కోనంకి, పాతగణేషునిపాడు, కొత్తగణేషునిపాడు, పిల్లుట్ల, మల్లవోలు, మొర్జంపాడు, రుక్మిణిపురం తండా తదితర గ్రామాల్లో ప్రచారం సాగింది. కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తీయ్యగూర ఎలమందరెడ్డిని, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అలెగ్జాండర్ సుధాకర్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ జె.యోహాను, సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు, కార్యకర్తలు డి.వెంకటేశ్వర్లు, షేక్ బాబు, మునీరు, రామకృష్ణ, గోవిందు, యోహాను, లక్ష్మి, నాగమ్మ, కోటిరెడ్డి, లింగయ్య పాల్గొన్నారు.

భోజనం చేస్తున్న విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎంపిడిఒ

మెనూ పాటించలేదని ఎండిపిఒ ఆగ్రహం

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని పొడపాడు ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో మెనూ పాటించలేదని ఎంపిడిఒ పి.మల్లేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలను శనివారం తనిఖీ చేసిన ఎంపిడిఒ.. మెనూ ప్రకారం ఆకుకూర అన్నం, పప్పుచారు, పొంగలి పెట్టాల్సి ఉండగా రసంతో మాత్రమే అన్నం పెట్టినట్లు తెలిపారు. ప్రతిపాఠశాలలో మధ్యాహ్న భోజనంలో మెనూను తప్పనిసరిగా అమలు చేయాల్సిందేనని, లేకుంటే చర్యలు ఉంటాయన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంఇఒకు సూచించారు.

పోలింగ్ రోజున కార్మికులకు సెలవు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ తేదీ అయిన మే13న పరిశ్రమలు, అన్ని రకాల దుకాణాలు ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ ఉత్వర్వుల మేరకు సెలవు ప్రకటించాలని పిడుగురాళ్ల కార్మికశాఖ అధికారి జి.నాగరాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రతి సంస్థ, దుకాణాలను మూసేయాలని, తమ సిబ్బందికి సెలవులు ఇవ్వాలని, ఆ రోజున వారికి వేతనమూ చెల్లించాలని పేర్కొన్నారు. నిభందనలు ఉల్లంఘించి దుకాణాలు, సంస్థలు తెరిచినా కార్మికులకు, ఉద్యోగులకు ఎన్నికల రోజు వేతనం తగ్గించిన వారిపై నిభందనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మాచర్ల, పెదకూరపాడులో ఇండియా అభ్యర్థుల నామినేషన్

ప్రజాశక్తి - మాచర్ల

సార్వత్రిక ఎన్నికల్లో మాచర్ల నియోజకవర్గ అసెంబ్లీకి పోటి చేస్తున్న ఇండియా వేదిక బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టరు యరమల రామచంద్రారెడ్డి శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయన స్వగృహం నుండి కుటుంబ సమేతంగా తహశీల్ధార్ కార్యాలయంలోని ఆర్ఓ కార్యాలయానికి చేరుకున్నారు. రామచంద్రారెడ్డి తన భార్య క్రిష్ణవేణి, కుమారుడుతో కలిసి రిటర్నింగ్ అధికారి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే జరిగినట్లు చెప్పారు. తమ కూటమి ఇచ్చిన 9 గ్యారెంటీలతో అభివృద్ధి, సంక్షేమం వేగవంతంగా జరుగుతాయన్నారు. డాక్టరు రామచంద్రారెడ్డి భార్య క్రిష్ణవేణి కూడ కాంగ్రెస్ పార్టీ తరుపున నామినేషన్ దాఖలు చేశారు.

3 నామినేషన్లు దాఖలు

శనివారం 3 నామినేషన్లు అందినట్లు రిటర్నింగ్ అధికారి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరుపున డాక్టరు యరమల రామచంద్రారెడ్డి, యరమల క్రిష్ణవేణి, ఇండిపెండెంట్‌గా డేగల సైదా రాజులు నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. ఆర్ఓ కార్యాలయం సమీపంలో బందోబస్తును కొనసాగించారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పమిడి నాగేశ్వరరావు శనివారం నామినేషన్ వేశారు. వైసిపి అభ్యర్థి నంబూరు శంకరరావు భార్య వీర వసంతకుమారి, కుమారుడు నంబూరు కళ్యాణ్ చక్రవర్తి ఇండిపెండెంట్‌గా నామినేషన్ దాఖలు చేశారు. వారి ఇరువురి తరపున వారి ప్రతినిధులు పత్రాలను ఆర్వో శ్రీరాములుకు అందించారు. ఇండిపెండెంట్ అభ్యర్థి అంకమ్మరావు మరో సెట్టు నామినేషన్ దాఖలు చేశారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన మూడవరోజైన శనివారం ఒక్క నామినేషన్ దాఖలైంది. సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి జై భీమ్ రావ్ భారత్ పార్టీ అభ్యర్థిగా జొన్నలగడ్డ విజయ్‌కుమార్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.మురళీకృష్ణకు అందించారు. తొలుత ఆయన స్థానిక ఆ పార్టీ కార్యాలయం నుండి ప్రదర్శనగా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చారు. తాలూకా సెంటర్లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేశారు. అక్కడి నుండి గడియారపు స్తంభం ఎన్జీవో సెంటర్ మీదుగా 8వ వార్డులోని అంబేద్కర్ విగ్రహం వద్దకెళ్లి పూలమాలలు వేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని నామినేషన్‌ను దాఖలు చేశారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

గురజాల అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి స్వంతంత్ర అభ్యర్థిగా కోయ రామారావు రెండు సెట్ల నామినేషన్లను శనివారం దాఖలు చేసినట్లు గురజాల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి.వి రమణకాంత్‌రెడ్డి తెలిపారు.

ఉపాధి హామీ పనులు చాలడం లేదు

- వ్యవసాయ కార్మిక సంఘం ఎదుట కూలీల ఆవేదన
- ఐదు వారాలకు మించి పనులు ఉండడం లేదని, పెళ్లయిన వారికి కొత్తగా జాబ్ కార్డులివ్వాలని డిమాండ్

పని ప్రదేశంలో కూలీలతో మాట్లాడుతున్న జి.రవిబాబు

ప్రజాశక్తి - క్రోసూరు

ఉపాధి హామీ పని దినాలను ఏడాదికి 200 రోజులకు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు డిమాండ్ చేశారు. మండలంలోని ఉయ్యందనంలో ఉపాధి హామీ పని ప్రదేశాలను ఆయన శనివారం సందర్శించి కూలీలతో మాట్లాడారు. ఉపాధి హామీ పనులు చాలినంతగా ఉండడం లేదని, ఇప్పటికే వర్షాల్లేక వ్యవసాయ పనులు కూడా తగ్గిపోయాయని కూలీలు వాపోయారు. ముగ్గురు సభ్యులున్న కుటుంబం 5 వారాలు పని చేస్తేనే వంద పని దినాలు పూర్తవుతాయని, మిగతా రోజులు ఎలా బతకాలని ఆవేదనకు గురయ్యారు. కొత్తగా పెళ్లయిన వారికి పాత జాబ్‌కార్డులో నుంచి తొలగించి కొత్త జాబ్ కార్డులు ఇవ్వకపోవడం వలన కూడా పని దినాలు చాలటం లేదని చెప్పారు. అనంతరం రవిబాబు మాట్లాడుతూ పనిదినాల పెంపుతోపాటు రోజుకులి రూ.500కు పెంచాలని, సమ్మర్ అలవెన్స్ 40 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనిముట్లు, తాగునీటి అలవెన్సులనూ ఇవ్వాలన్నారు. ఈ సమస్యలపై సంఘం చేసే పోరాటాల్లో కూలీలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉయ్యందనంలో ఎక్కువ కుటుంబాలు ఉపాధి హామీ పనులు చేస్తున్నాయని, ఇలాంటి పంచాయతీలకు ప్రభుత్వాలు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కౌలురైతు సంఘం మండల కార్యదర్శి టి.హనుమంతరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఏపూరి వెంకటేశ్వర్లు, మేట్‌లు నరేష్, అశోక్ పాల్గొన్నారు.

నకరికల్లులో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - నకరికల్లు

టిడిపి అధినేత చంద్రబాబు 75వ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఎన్ఎస్‌పి కాలనీలోని వృక్షాంజనేయ స్వామి ఆలయంలో టిడిపి కార్యకర్తలు పూజలు చేశారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి చంద్రబాబు కావాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచారు. న్యాయవాది షేక్ అలీబాషా, మాజీ ఎంపిపి సాగి కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు రావెళ్ల గోపికృష్ణ, సంగుల అప్పారావు పాల్గొన్నారు.

జనం కోసం ధైర్యంగా పోరాడిన సాంబశివరావు

సంతాప సభలో గద్దె చలమయ్య, గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కంబాల సాంబశివరావు అకాల మరణం పార్టీకి, వ్యవసాయ కార్మిక సంఘానికి తీరని లోటని సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య అన్నారు. మండలంలోని ఫణిదం గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు కంబాల సాంబశివరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సంతాప సభ సిపిఎం మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలేసి నివాళులర్పించారు. గద్దె చలమయ్య మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకూ అంకితభావంతో కృషి చేయడం, నిజాయితీగా నిలవటమే కాకుండా, క్లిష్టసమయాల్లో పార్టీ కోసం, ప్రజలకోసం ముందు నిలబడ్డారని కొనియాడారు. వ్యవసాయ కార్మిక సంఘం నేతగా, ఫణిదం గ్రామ సిపిఎం నాయకులుగా గ్రామంలో జరిగిన అనేక పోరాటాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని చెప్పారు. రజకులు ఇళ్ల స్థలాలు పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారని, ప్రజలతో మమేకం కావడం, చొరవతో పార్టీ నిర్మాణంలో కీలకంగా నిలిచారని గుర్తు చేశారు. పేదల కోసం, జరిగిన పోరాటంలో ముందు నిలిచా రని కొనియాడారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ కంబాల సాంబ శివరావు పార్టీ నిర్వహించిన అన్ని కార్యక్రమాల్లో ఎర్ర చొక్కా వేసుకొని సింహ భాగాన నిలిచేవారని, తనతో పాటు కుటుంబం మొత్తాన్నీ పార్టీలో నిలిపారని అన్నారు. ఆయన ఆశయాలు సాధనకోసం కృషి చేయడమే ఆయనకు అర్పించే నివాళి అని అన్నారు. సభలో సిహెచ్.లక్ష్మీనారాయణ, ఎం.నరసింహారావు, వి.తులసీరామ్, ఆర్.పూర్ణచంద్రరావు, షేక్ హుస్సేన్‌షా, డి.నాగేశ్వరరావు, జై భగత్, సుజాత, తాతారావు, వెంకట్ నారాయణ, సత్యవతి పాల్గొన్నారు.

సాంబశివరావు సంతాప సభలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు గద్దె చలమయ్య

మతోన్మాద బిజెపి కూటమిని, వైసిపిని ఓడించండి

ప్రజాశక్తి – మంగళగిరి రూరల్

మండలం లోని చినకాకాని గ్రామంలో ఇండియా వేదిక అభ్యర్థులు మంగళగిరి నియోజకవర్గ సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌లను గెలిపించాలని కోరుతూ సిపిఐ కార్యాలయంలో సిపిఐ, సిపిఎం , కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపికి పొత్తుగాను , తొత్తుగాను ఉన్న పార్టీలను ఓడించాలని జొన్నాశివశంకరరావును జంగాల అజయ్ కుమార్ ను గెలిపించాలని కోరారు. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపిని దాన్ని బలపరిచే టిడిపి,జనసేన, వైఎస్ఆర్సిపి పార్టీలను ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు వి. కష్ణయ్య, జిల్లా కార్యదర్శి పాశం రామారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు నాయకులు జి .బాబు వరప్రసాద్, వి పూర్ణయ్య, కాజ సాంబశివరావు, వెంకటేశ్వరరావు సిపిఐ మంగళగిరి నియోజకవర్గ నాయకులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు(బుజ్జి), బి. మల్లికార్జునరావు, ఏసుదాసు కాంగ్రెస్ పార్టీ మంగళగిరి మండల అధ్యక్షులు కష్ణ చౌదరి, జి .వెంకయ్య, రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి జొన్న శివశంకర్ నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శనివారం సాయంత్రం నిడమర్రులో నామినేషన్ ఆహ్వానాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి మాట్లాడారు. 22న ఉదయం 10 గంటలకు మంగళగిరిలో సిపిఎం అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారని అన్నారు. ఈ సందర్భంగా 22వ తేదీ ఉదయం 10 గంటలకు చిల్లపల్లి నాగేశ్వరరావు కళ్యాణ మండపంలో సభ జరుగుతుందనిఈ సభలో సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యులు లింగం శెట్టి ఈశ్వరరావు, సిపిఐ గుంటూరు లోక్ సభ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ తదితరులు పాల్గొంటారని అన్నారు సభానంతరం అమరజీవి నిమ్మగడ్డ రామ్మోహన్ రావు విగ్రహం వరకు ర్యాలీ ఉంటుందని అన్నారు. ఇండియా బ్లాక్ భాగస్వామ్య పార్టీలైన సిపిఎం, సిపిఐ ,కాంగ్రెస్ ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా రవి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఎం భాగ్యరాజు, జి నాగేశ్వరరావు, కే ప్రకాశరావు, కే నానయ్య, ఎం మరియదాసు, ఎం.రాజముని తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి – దుగ్గిరాల

ప్రజల సమస్యలను చట్టసభల్లో ప్రస్తావిస్తూ స్థానిక సమస్యలు పరిష్కరించే వారిని గెలిపించాలని మంగళగిరి నియోజకవర్గం నుండి ఇండియా బ్లాక్ వేదిక అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకర్ ప్రజలను కోరారు. తుమ్మపూడి నుండి శనివారం ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ తమను ఓటు వేసి గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రస్తుతం ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యపై మాట్లాడారు. వాటర్ ట్యాంక్ కట్టించారు కానీ నీరు సరఫరా చేయటం లేదన్నారు. దుగ్గిరాల నుండి రేవేంద్రపాడు వరకు రోడ్డు అధ్వాన్నంగా ఉన్నదని ప్రమాదాల్లో అనేకమంది గాయపడుతున్నారన్నారు. డబ్బుతో మీ ముందుకు వస్తున్నారు, గెలిచిన అనంతరం ప్రజల సమస్యలు పట్టించుకోరు గత అనుభవాలను గుర్తుచేసుకొని ఓట్లు వేయాలన్నారు. తుమ్మపూడి చిలువూరు మంచి కల పూడి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. చిలువూరు గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నెమలి కంటి ఆదెమ్మ ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ భావన్నారాయణ, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, వ్యకాస జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి–తాడేపల్లి : ఇండియా వేదిక బలపరిచిన మంగళగిరి సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌లను గెలిపించాలని జనరల్ బాడీ సమావేశాలు శనివారం నిర్వహించారు. పట్టణంలోని వడ్డెరకాలనీ, బోసుబొమ్మ సెంటర్, కృష్ణ నగర్‌లోని రామయ్యకాలనీ, రాజీవ్‌కాలనీ, బ్రహ్మానంద పురం, కెఎల్‌రావుకాలనీ ప్రాంతాల్లో జనరల్ బాడీ సమావేశాలు

ఇండియా వేదిక అభ్యర్థుల్ని గెలిపించండి - సిపిఎం శ్రేణుల విస్తృత ప్రచారం

రేపు జొన్నా శివశంకరరావు నామినేషన్ జయప్రదం చేయాలని పిలుపు

మంగళగిరి రూరల్ మండలం చినకాకాని సిపిఐ ఆఫీసులో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

నిర్వహించారు. ఆయా చోట్ల ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థుల కరపత్రాలను పంచుతూ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. వామపక్షాల గెలుపు పేదల గెలుపుగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు, పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, వేముల దుర్గారావు, ఎ.శౌరిబర్తులం, కె.బాబూరావు, డి.విజయబాబు, వై.నరసింహారావు, ఎ.శాస్త్రి, కె.మేరి, వి.సామ్యేలు, ఎం.దుర్గారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్ : మతోన్మాద బిజెపినీ, దాని కూటమి పార్టీలను వ్యతిరేకించాలని, ఇండియా కూటమి, వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం ఏంటీఎంసీ పరిధిలోని గుండిమెడ గ్రామంలో సిపిఎం కార్యకర్తలతో కలిసి, వామపక్ష అభ్యర్థులు కు ఓట్లేసి గెలిపించాలని ఇంటింటా కరపత్రాల పంపిణీ చేస్తూ, విస్తత ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ విధానాలను వ్యతిరేకిస్తూ , ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసే వామపక్ష పార్టీలైన సిపిఎం సిపిఐ అభ్యర్థులను రానున్న ఎన్నికలలో ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు బి ముత్యాలరావు, సిపిఎం తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ కంచర్ల సాంబశివరావు, దుర్గాప్రసాద్, అనూష, బాలా కుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి – మంగళగిరి

మతోన్మాద బీజేపీని, దానికి మద్దతు ఇస్తున్న టిడిపి, జనసేన, వైసిపి పార్టీలను రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. శనివారం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో ప్రజానాట్యమండలి శిక్షణ శిబిరం జరిగింది. ఈ సమావేశానికి ప్రజానాట్యమండలి నాయకులు డి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. రామారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ దేశ భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో ఇండియా బ్లాక్ వేదిక అభ్యర్థులను గెలిపించుకోవాలనిపించారు. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం ఇండియా బ్లాక్ వేదిక అభ్యర్థిగా సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు పోటీ చేస్తున్నారని వారిని ఎన్నికల్లో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి, ఈమని అప్పారావు, అప్పారావు, ఎస్ ఎస్ చేంగయ, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డి, పల్నాడు జిల్లా ప్రజానాట్యమండలి నాయకులు పెద్దిరాజు, ఎస్ఎఫ్ఐ గుంటూరు జిల్లా కార్యదర్శి ఎం కిరణ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి–తాడేపల్లి

ప్రజల మధ్య విభజన తీసుకొచ్చి రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్న బిజెపి దాని మిత్రులను రానున్న ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు కోరారు. శనివారం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో జరిగిన సిపిఎం కార్యకర్తలు, పట్టణంలోని ప్రముఖులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా కార్పొరేట్ల నుంచి ఎన్నికల బాండ్ల పేరుతో డబ్బులు తీసుకోని పార్టీలు వామపక్షాలు మాత్రమేనని స్పష్టం చేశారు. రాష్ట్రానికి రాజధానే లేకుండా చేసిన పాపం బిజెపితో పాటు ఈ

తాడేపల్లిలో

దుగ్గిరాలలో

గుండిమెడలో ప్రచారం

మంగళగిరిలో

మూడు పార్టీలదేనన్నారు. వీటికి వ్యతిరేకంగా నికరంగా నిలబడి సమస్యలపై పని చేస్తున్న మంగళగిరి సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌లకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, సోలా ముత్యాలరావు, డి.విజయబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి – మంగళగిరి

అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే రానున్న ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను గెలిపించుకోవాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య అన్నారు. శనివారం మంగళగిరి పట్టణంలోని పూలు కొట్టు మార్కెట్ సెంటర్ లో ముఠా కార్మికుల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ అధ్యక్షత వహించారు. చెంగయ్య తన ప్రసంగానికి కొనసాగిస్తూ బిజెపి దాని మిత్రులను రానున్న ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈనెల 22వ తేదీన మంగళగిరిలో సిపిఎం అభ్యర్థి నామినేషన్‌కు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, భావన నిర్మాణ రగ కార్మిక సంఘం నాయకులు షేక్ జానీ భాష పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

23న జంగాల అజయ్‌కుమార్ నామినేషన్

ప్రజాశక్తి–గుంటూరు

ఇండియా బ్లాక్ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ ఈనెల 23న నామినేషన్ దాఖలు చేయనున్నట్లు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం కొత్తపేటలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు వెంకటేశ్వరా విజ్ఞాన మందిరం నుండి కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్లటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, , సిపియం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, ఇతర ఇండియా బ్లాక్ నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఇండియా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంపి అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, సిపిఐ నగర కార్యదర్శి కె.మాల్యాద్రి, నాయకులు యం.హనుమంతరావు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్‌కు సన్మానం చేస్తున్న డిప్యూటీ డిఇఒ తదితరులు

గవర్నమెంట్ హైస్కూల్ హెచ్ఎం ప్రసాద్‌కు సన్మానం

ప్రజాశక్తి–గుంటూరు

స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌విఆర్ ప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు ప్రసాద్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డిసిఇబి సెక్రెటరీ లలిత ప్రసాద్, ఉర్దూ డిఐ ఖాసిం, సీనియర్ హెచ్ఎం తిరుమలేష్, విజయలక్ష్మి, ఆర్‌జెడి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మంచాలలో మెడికల్ క్యాంప్ కొనసాగించాలి : సిపిఎం

ప్రజాశక్తి–చేబ్రోలు : మంచాల గ్రామంలో అతిసార వ్యాధికి గురై చికిత్స పొందుతున్న రోగులను శనివారం సిపిఎం బృందం అత్యవసరంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి పరామర్శించారు. రోగులకు అందుతున్న వైద్యం గురించి డాక్టర్ అబ్రహం లింకన్‌ను అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. వైద్య బృందం నేతృత్వంలో గ్రామ ప్రజలు ధైర్యాన్ని కోల్పోకుండా వైద్య సదుపాయాలను అందించాలని కోరామని తెలిపారు. గ్రామంలో పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేంత వరకు క్యాంపు కొనసాగించి వైద్య సేవలందించాలని కోరామని తెలిపారు. గుంటూరు జిజిహెచ్‌లోను చికిత్స పొందుతున్నా రోగుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శ్రీరామనవమి సందర్భంగా చేసిన పానకాన్ని మరుసటి రోజు తాగడం వల్ల అతిసారి బారిన పడ్డారని బాధితులు తెలిపి తెలిపారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో అస్వస్థతకు గురైన వారికి స్థానిక ఉన్నత పాఠశాలలో రెండవ రోజుకూడా ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య సదుపాయాలు అందిస్తున్నారనీ, అవసరమైన వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను కోరామని తెలిపారు. సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి పల్లా ఆదిశేషు, సిహెచ్ హనుమంతరావు, షేక్ మస్తాన్వలి శిబిరాన్ని సందర్శించి అందుతున్న వైద్య సేవలు గురించి తెలుసుకున్నారు.

జగన్‌ని సిఎం చేసేందుకు వైసిపిలోకి చేరికలు : పిఆర్‌కె

ప్రజాశక్తి - మాచర్ల

మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద నగదు బదిలీ చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సిఎంని చేసేందుకు పేదలు వైసిపిలో చేరుతున్నారని ఆ పార్టీ మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి అన్నారు. జమ్మలమడక, లచ్చంబావి గ్రామాల నుండి పలు కుటంబాలు టిడిపిని వీడి శనివారం పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి సమక్షంలో వైసిపిలో చేరాయి. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలు, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో మనందరం అండగా ఉండాలని కోరారు.

పిన్నెల్లి సోదరులు ఇళ్లు కూల్చేవాళ్లే : బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

పిన్నెల్లి సోదరులకు ఇళ్లు కూల్చటం తప్ప, కట్టించటం చేతకాదని ఎన్‌డిఎ కూటమి తరుపున మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. పట్టణంలోని ఆజాద్‌నగర్‌లో శనివారం ఆయన ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ ప్రాంతంలో 150 ఇళ్లను కూల్చారని, న్‌డిఎ కూటమి అధికారంలోకి రాగనే ఆజాద్‌నగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. అర్హతున్న వారికి ఇళ్ళ స్థలాలు ఇవ్వటంతో పాటు ఇళ్ళు కూడా కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఎన్‌డిఎ కూటమి నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీక్రిష్ణదేవరాయులు, అసెంబ్లీ అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కె.దుర్గారావు, బి.శ్రీనివాసరావు, వై.కేశవరెడ్డి, ఎన్.గురవారెడ్డి, అంజిరెడ్డి, విద్యాధరణి మురళి, మదీన్, అనిల్, వినోధ్, ఒ.క్రాంతికుమార్, నాగూర్‌బాషా, ఎం.బుజ్జి, సురేష్ పాల్గొన్నారు.

టిడిపిలో మాజీ ప్రజాప్రతినిధుల చేరిక

పలువురు మాజీ ప్రజాప్రతినిధులు వైసిపిని వీడి బ్రహ్మారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వీరిలో మున్సిపల్ మాజీ చైర్మన్ పోలిశెట్టి అనంత శ్రీనివాసరావు, కౌన్సిలర్స్‌గా పని చేసిన వారి కుటుంబ సభ్యులు మేకపోతుల యల్లమంద, గోపవరపు పూర్ణచంద్రరరావు, కొత్తమాచు చెన్నకేశవరావు, జక్కుల క్రిష్ణయ్య, ఇర్ల ఆంజనేయులు, వీరిలో గుండ్లపాడుకు చెందిన పలువురు ఉన్నారు. వారిని ఆహ్వానించిన బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరాన్ని గుర్తించి పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. పార్టీ ప్రకటించిన సూపర్‌సిక్స్ గురించి ప్రచారం నిర్వహించాలన్నారు. మహిళలకు ఆర్‌టిసి బస్సులలో ఉచిత ప్రయాణం, పెన్షన్ మొత్తం రూ 4వేలు అందించటం, ఉచితంగా 3 గ్యాస్ సిలెండర్లు పంపిణి, ప్రతి పిల్లవాడికి ఏడాదికి రూ.15 వేలు, 18 నుండి 59 ఏళ్ళ మహిళలకు నెలకు రూ.1500 పంపిణి తదితర పథకాల గురించి ఇంటింటి ప్రచారం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మద్దిగపు వెంకటరామిరెడ్డి, కుర్రి శివారెడ్డి, గట్ల సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

పరికరాలున్నా పరీక్షల కోసం పరుగులు

- నిరుపయోగంగా ఎఆర్‌టి సెంటర్ పరికరాలు
- మందుల నిల్వకూ వసతులు కరువు
- ఎయిడ్స్ విభాగ నిర్వహణలో అలసత్వం

మందులున్న ఫ్రిజ్, పాత గదుల్లో ఎయిడ్స్ విభాగం, సీలు చెయ్యని రూ.20 లక్షల ఖరీదైన మిషనరీ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

రూ.లక్షలు వెచ్చించి అధునాతన పరికరాలు సమకూర్చినా వాటిని ఉపయోగించుకునే ఏర్పాటు మాత్రం చేయలేదు. ప్రతి రెండు వారాలకు ఒకసారి రక్త నమూనాలు పట్టుకుని గుంటూరుకు వెళ్లి పరీక్షలు చేయించాల్సి వస్తోంది. ఇందుకు తడవకు రూ.60-70 వేల వరకూ ఖర్చవుతోంది. స్థానిక ఏరియా ఆస్పత్రిలోని ఎయిడ్స్ విభాగంలో ఈ దుస్థితి నెలకొంది.

పట్టణంలోని 100 పడకల ఏరియా ఆస్పత్రి ప్రాంగణంలో ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఉంది. పట్టణంతోపాటు నియోజకర్గ పరిధిలోని ఎయిడ్స్ బాధితులందరూ ఇక్కడే వైద్యం, మందులు పొందుతుంటారు. ఈ సెంటర్ పరిధిలో ఎయిడ్స్ బాధితులు మొత్తం 3365 మంది ఉండగా వీరిలో 1361 మంది పురుషులు, 1808 మంది మహిళలు, 10 మంది ట్రాన్స్‌జెండర్లు, 46 మంది బాలురు, 32 మంది బాలికలు. వీరందరికీ ప్రతినెలా అవసరమైన మందులతోపాటు నిర్ణీత సమయాల్లో చేయాల్సిన రక్త, ఇతర పరీక్షలు ఇక్కడే చేయాల్సి ఉంటుంది. పరీక్షలు చేయడానికి అవసరమైన వైద్య పరికరాలు ఉన్నా వాటిని పెట్టుకోవడానికి సరైన సదుపాయాలు లేవు. సాధారణంగా ఎయిడ్స్ బాధితులకు వివిధ రకాల పరీక్షలు చేయాల్సి వస్తుంది. వీటిల్లో కొన్నింటిని స్థానికంగానే చేస్తున్నారు. ప్రధానంగా వైరల్ లోడ్‌ను నిర్ధారించే సిడి-4 పరీక్షలు చేయడం ద్వారా బాధితులకు రక్తంలో ఎంత శాతం వరకు సోకింది, ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది అనేది నిర్ధారించడం కీలకం. ఇందుకోసంగాను ఎయిడ్స్ విభాగానికి రూ.20 లక్షలతో పరికరాన్ని నాలుగు నెలల కిందటే సమకూర్చారు. అయితే దాన్ని ఏసీ గదిలోనే నిర్వహించాల్సి ఉంటుంది. ఆ సదుపాయం ఏర్పాటు చేయని కారణంగా ఆ పరీక్షల కోసం రక్త నమూనాలను గుంటూరులోని ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్), వైద్య కళాశాలు (జిఎంసి)కు వెళు_న్నారు. వారానికి రెండుసార్లు వెళ్లాల్సి వస్తోందని, తడవకు 10-15 రక్త నమూనాలను తీసుకెళ్తామని, ఇందుకుగాను ఏడాదికి రూ.70 వేల వరకూ ఖర్చవుతోందని, ఫలితాల కోసం 10-15 రోజుల వరకూ నిరీక్షించాల్సి వస్తోందని ఆస్పత్రి సిబ్బంది చెబుతున్నారు. ఇదే పరీక్షలను ప్రైవేటుగా చేయించాలంటే చెన్నయ్, ముంబయ్‌కు వెళ్లాల్సి ఉంటుందని, ఒక్కొక్కరికి రూ.6 వేల నుండి రూ.8 వేల వరకూ ఖర్చువుతుందని అంటున్నారు.

ఇదిలా ఉండగా ఎయిడ్స్ బాధితులకు ఇచ్చే ఎయిడ్స్ బాధితులకు ఇచ్చే మందులను నిల్వ చేసుకోవడానికీ సదుపాయాలు కరువయ్యాయి. ఈ మందులను 2-8 డిగ్రీల చల్లని వాతావరణంలో నిల్వ చేయాల్సి ఉంటుంది. ప్రత్యేక ఫ్రిజుల్లో వీటిని పెడతారు. ఆ ఫ్రిజ్‌లకూ ఏసీ అవసరం. అయితే ఈ కేంద్రం పాత భవనంలో ఉన్న కారణంగా ఏసీ సదుపాయం కల్పించలేదు. పక్కనే అధునాతన సదుపాయాలతో నిర్మించిన ఏరియా ఆస్పత్రిలోనైనా కేంద్రం నిర్వహణకు చర్యలు తీసుకోవాలనే ప్రతిపాదన సిబ్బంది నుండి వ్యక్తమవుతోంది. లేకుంటే కనీసం ఉన్న భవనంలోనైనా మరమ్మతులు చేయించి ఏసీ సదుపాయం కల్పించి వైర్య పరికరాలు ఉపయోగించడానికి వీలు కల్పించాలని కోరుతున్నారు. మరోవైపు ఇటీవల ఇదే కేంద్రంలో హెపటైటిస్-బి, సి పరీక్షలనూ ఇక్కడే చేసి వ్యాక్సిన్ కూడా వేస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రబాబు తెలిపారు. ఇప్పటి వరకు 2394 మందికి పరీక్షలు చేశామని, 2300 మందికి వ్యాక్సిన్ వేశామని చెప్పారు. అవసరాలు పెరిగిన నేపథ్యంలో తమ విభాగానికి సదుపాయాలు కల్పిస్తే మరింతగా వైద్యసేవలు అందించగలమని అంటున్నారు.

ముస్లిముల ఓటు ఒక్కటీ టిడిపికి పడకూడదు : రాంబాబు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ముస్లిమ్ మైనారిటీల ఓటు ఒక్కటి కూడా టిడిపికి పడకూడదని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని నందిగామలో శనివారం ఆయన పర్యటించారు. ముస్లిమ్ మైనార్టీలతో సమావేశమయ్యారు. నియోజకవర్గంలో గత ఐదేళ్లలో ముస్లిమ్ మైనార్టీల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశామని చెప్పారు. గుండ్లపల్లిలో రూ.50 లక్షలతో, కొండమోడులో రూ.30 లక్షలతో షాదీ ఖానాల నిర్మాణం చేపట్టామన్నారు. సత్తెనపల్లిలో 50 ఏళ్లుగా నమాజ్ చేసుకుంటున్న రూ.9.50 కోట్ల విలువైన స్థలాన్ని ప్రభుత్వం నుంచి అందించామన్నారు. దానికి అవసరమైన ప్రభుత్వ రుసుం రూ.లక్షను కూడా తానే చెల్లించానన్నారు. ఈసారి వైసిపి మళ్లీ అధికారంలోకి వస్తే నందిగం, పెదమక్కెన గ్రామాల్లోనూ షాదిఖానాలు నిర్మించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈనెల 25న తాను నామినేషన్ దాఖలు చేస్తానని, తనకు మద్దతుగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి రూరల్ మండల కన్వీనర్ ఆర్.పురుషోత్తమరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

టిడిపితో అభివృద్ధి సాధ్యం : జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి-ఈపూరు

రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని ఎన్‌డిఎ కూటమి తరుపున వినుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని శ్రీనగర్, అంగలూరు, గుండెపల్లి, అంగలూరు తండాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి అధికారంలోకి వచ్చాక టిడిపి అమలు చేసే సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి హయాంలో గ్రామాల్లో చేసిన అభివద్ధి పనులను వివరించారు. వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో అవినీతి అరాచక పాలన తప్ప రాష్ట్ర అభివృద్ధికి చేసింది ఏమీ లేదన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపికి ఓటు వేయాలని కోరారు.

పలు గ్రామాల్లో జీవీ హరీష్, సత్యకృష్ణ ప్రచారం

ప్రజాశక్తి - వినుకొండ : నియోజకవర్గాన్ని బొల్లా బ్రహ్మానాయుడు చెరవిడిపించడంతో పాటు స్థానిక యువత భవితకు హామీ జీవీ ఆంజనేయులు గెలుపుతోనే సాధ్యమని జీవీ ఆంజనేయులు కుమారుడు జీవీ హరీష్ అన్నారు. మండలంలోని వెంకుపాలెం, జాలలపాలెంలో జీవీ ఆంజనేయులు కుమారుడు హరీష్, కోడలు సత్యకృష్ణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. హరీష్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా జీవీ చేపట్టిన సేవా కార్యక్రమాలు, సహాయసహకారాలే ఆయన మనస్తత్వానికి నిదర్శనమన్నారు. ఎదురుపడిన వారిని ముందు చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించే వ్యక్తిత్వమే ఆయన్ని ఎప్పుడో వినుకొండలో అందరివాడిగా చేశాయన్నారు. ఈ విషయాల్లో తన తండ్రి జీవీకి - ప్రస్తుత ఎమ్మెల్యే బొల్లాకి అన్ని విషయాల్లో పోలిక చూసుకున్నాకే ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఎన్.శ్రీనివాసరావు, టిడిపి, జనసేన శ్రేణులు పాల్గొన్నాయి.

ఓటేసే ముందు ఆలోచించి, అభివృద్ధికి ఓటేయండి : బ్రహ్మానాయుడు

ప్రజాశక్తి - వినుకొండ

నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం సరికొండపాలెం తండా, సరికొండపాలెం, వడ్డెంగుంట మూగచింతలపాలెం గ్రామాల్లో వైసిపి వినుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మానాయుడు శనివారం ప్రచారం చేశారు. సరైన పరిపాలన కోసం అభివృద్ధి చేస్తున్న జగనన్నకు మద్దతు ఇవ్వాలని కోరారు. నవరత్న పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందచేస్తూ, ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకుగా మారిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలను అందిస్తూ, చిన్నా, పెద్దా తారతమ్యాలను లేకుండా కుల, మత, పార్టీలనే తేడాచూడకుండ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు. గతంలో జన్మభూమి కమిటీల పేరుతో అనేక రకాలుగా పేదలను దోచుకున్న వారు నేడు సూపర్‌సిక్స్ పథకాలంటూ కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు నీరు, మట్టి, చెట్టు అని వందల కోట్లు దోపిడీ చేశారని అరోపిచారు. పదేళ్ళు అధికారం ఇస్తే చెప్పుకోదగిన పని ఒక్కటి కూడా చేయలేదన్నారు. కొత్తగా టిడిపిలో చేరిన కొంతమంది నాయకులు నీతులు వల్లిస్తున్నారని, రోజుకో రంగు, కండువా కప్పుకొని స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజలను మోసం చేసే నాయకులకు ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు.

పోస్టల్ బ్యాలెట్ సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-గుంటూరు

పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎదురవుతున్న సమస్యలపై పరిష్కరించాలని ఎపిజెఎసి నాయకులు కోరారు. ఈమేరకు శనివారం డిఆర్ఒ పెద్ది రోజాకు వినతిపత్రం అందచేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది వందశాతం తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చర్యలు తీసు కోవాలని కోరారు. ఎన్నిలక విధుల్లో పాల్గొనే ఓపిఒ, ఇతర సిబ్బంది ఫారం-12డి ఎక్కడ సమర్పించాలి, ఫారం 12డిలను ఆర్ఒలు కొందరు ఓపిఒ పనిచేస్తున్న మండల తహశీల్దార్‌కు ఇవ్వాలని, మరికొందరు ఓటున్న మండల తహశీల్దార్‌కు ఇవ్వాలని, అలా కాదు ఓపిఓ పనిచేస్తున్న నియోజకవర్గ హెడ్‌క్వార్టర్ తహశీల్దార్‌కు ఇవ్వాలని గందరగోళప రుస్తున్నారని తెలిపారు. ఈ గందరగోళం నివారించి, అందరికీ అందుబాటులో ఉండే ఓపిఒలు పనిచేస్తున్న మండల తహశీల్దార్‌కే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు గడువు పొడించాలని, పోలింగ్ రోజు కూడా ఎన్నికల ఆర్డర్, ఫారం 12తో నేరుగా పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వినియోగించే అవకాశం కల్పించాలని కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పనిచేస్తూ, ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయ, ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకునే విధంగా అందరికీ ఒకే విధమైన ఆదేశాలు ఇవ్వాలని, నోడల్ జిల్లా కలెక్టర్‌గా పల్నాడు, బాపట్ల అధికారులతో మాట్లాడి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ ఫారం 12డి సమర్పించిన తర్వాత ఎక్నాలెడ్జిమెంట్ విధిగా ఇవ్వాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎపిజెఎసి జిల్లా చైర్మన్ ఘంటసాల శ్రీనివాసరావు, కన్వీనర్ శెట్టిపల్లి సతీష్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్.నాగూర్‌షరీఫ్, ఉపాధ్యాయ సంఘ నాయకులు కళాధర్, పెదబాబు, వేళాంగిణిరాజు, బసవలింగారావు పాల్గొన్నారు.

డిఆర్ఒకు వినతి పత్రం ఇస్తున్న జెఎసి నాయకులు

ఎక్కడి సమస్యలక్కడే : ధూళిపాళ్ల

ప్రజాశక్తి - పొన్నూరు : పొన్నూరు వైసిపి అసెంబ్లీ అభ్యర్థి నిజస్వరూపాన్ని నామినేషన్ తర్వాత ప్రజల ముందు ఉంచుతామని పొన్నూరు టిడిపి అసెంబ్లీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తెలిపారు. పొన్నూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో మంచినీటి సమస్య ఉందన్నారు. ఉప్పలపాడు, వెంకటకృష్ణాపురంలో మంచినీరు కొరత ఉందన్నారు.వేసిన రోడ్లు సంవత్సరంలోనే మరమ్మతులకు చేరాయని తెలిపారు. వైసిపి నాయకులు దోచు కోవడం కోసం, పర్సంటేజ్‌ల కోసమే పనులు చేశారని, ప్రజల కోసం కాదన్నారు. సాక్షిలో వచ్చిన నిరాధార కథనాలు ఆరోపణలు పై పోరాటం చేస్తున్నామన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు నిష్పక్షపాతంగా ఉండాలని ఆయన కోరారు. సమావేశంలో ఎద్దు సోంబాబు, బండ్లమూడి బాబురావు, కరి ముల్లా, సయ్యద్ జానీ, లాయర్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

జువైనల్ పోలిస్ యూనిట్స్‌కు శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరులో డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సంయుక్తంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ వై.వి.ఎస్.బి.జి పార్ధసారధి ఆధ్వర్యంలో జువెనైల్ పోలీస్ యూనిట్స్‌కి ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వై.వి.ఎస్.బి.జి పార్ధసారధి మాట్లాడుతూ జువైనల్ బోర్డు మెంబెర్లకు, చైల్డ్ ఫ్రెండ్లీ పోలీసువారికి తప్పిపోయిన పిల్లల విషయంలో ఎలాంటి సున్నితత్వం పాటించాలో వివరించారు. తప్పిపోయిన పిల్లలు, జువెనైల్ కేసులలో పట్టుబడిన పిలల్లతో ఎలా మాట్లాడాలి, తల్లిదండ్రులు పిల్లలతో ఎలా ప్రవర్తిస్తారో పోలీసులు కూడా అలాగే మెలిగి వారి భయాన్ని పోగొట్టాల్సి ఉంటుందన్నారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి ఎం.ఉమాదేవి మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, హెూంలో చేరిన పిల్లల అవసరాలను గుర్తించి వారిని జాగ్రత్తగా చూసుకోవా లన్నారు. కార్యక్రమంలో జిల్లాన్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.లీలావతి, నాల్గవ అదనపు సివిల్ జడ్జి, జువెనైల్ జస్టిస్ బోర్డు చైర్మన్ వి.నవ్యశ్రీ, లాంప్ సంస్థ డైరెక్టర్ కె.సోలమన్‌పాల్, సి.డబ్ల్యూ.సి చైర్‌పర్సన్ జి.ఎ.ప్రమీల, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ప్రోగ్రాం డైరెక్టర్ పి.ఫ్రాన్సిస్ తంబి, డిసిపిఒ సిహెచ్. విజయకుమార్, రైల్వే కోర్టు పి.పి బి .జాహ్నవి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్ధసారధి

14 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - తుళ్లూరు :మండల పరిధిలోని అనంతవరం గ్రామానికి చెందిన 14 మంది వాలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. ఎంపీడీవో శివన్నారాయణను కలిసి రాజీనామా పత్రాలను అందజేశారు. వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేస్తున్నామని వాలంటీర్లు చెప్పారు.ఇటీవల అబ్బురాజు పాలెం, బోరుపాలెం, మందడం, రాయపూడి గ్రామాలకు చెందిన సుమారు 40 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-తెనాలి : సార్వత్రిక ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి ప్రఖర్ జైన్ శనివారం తెలిపారు. విధులకు హాజరయ్యే సిబ్బంది తమ ఆర్డర్ కాపీతో పాటు ఫారం 12 పూర్తిచేసి, ఓటరు గుర్తింపు కార్డును జతచేసి, రెండు సెట్లను తెనాలి తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో ఈనెల 26 లోగా సమర్పించాలన్నారు.

నూతక్కి ప్రజ్ఞాచారికి గౌరవ డాక్టరేట్

ప్రజాశక్తి - తెనాలి

సాహితీ రంగంలో తనదైన ముద్ర వేసుకున్న సాహితీ రత్న నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారి తెలుగు సంస్కృతి సాహితీ సేవా సంస్థ నుంచి గౌరవ డాక్టరేట్ అందు కోనున్నారు. సుదీర్ఘకాలంగా తెలుగు పద్య, గద్య, కథ, కవితా ప్రక్రియలలో ప్రత్యేకతను కనబరిచిన పూర్ణ ప్రజ్ఞాచారి తెనాలి మండలం కొలకలూరు గ్రామానికి చెందిన వారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో సామాజిక ఇతివత్తాలతో కవిత్వం రాస్తున్న కవుల విశిష్ట సేవలను గుర్తించి ఈ నెల 28వ తేదీన హైదరాబాద్ చిక్కడపల్లి త్యాగరాయ గానసభ వేదికపై కవులకు గౌరవ డాక్టరేట్ ఇవ్వనున్నామని తెలుగు సంస్కృతి సాహితీసేవా సంస్థ చైర్మన్ డాక్టర ఎం.జి .శంకర్ పంపిన ఆహ్వానాన్ని శనివారం అందుకున్నట్లు పూర్ణ ప్రజ్ఞాచారి తెలిపారు. ఈ సందర్భంగా పూర్ణ ప్రజ్ఞాచారి మాట్లాడుతూ తన తండ్రి అగ్ని కవి నూతక్కి అబ్రహం అక్షర వారసత్వాన్ని కొనసాగిస్తూ రచనలు చేస్తున్నానని, ఇన్నాళ్ళ శ్రమకు ప్రతిఫలం గౌరవ డాక్టరేట్ ద్వారా లభిస్తు న్నందుకు ఆనందంగా ఉందన్నారు. డాక్టరేట్ అందు కోనున్న పూర్ణ ప్రజ్ఞాచారిని పలువురు అభినందించారు.

ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

కేక్ కట్ చేస్తున్న పూర్ణచంద్, జయలక్ష్మి, శ్రావణ్ కుమార్

ప్రజాశక్తి - తెనాలి

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను ఆ పార్టీ వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణ చంద్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు లాంటి విజన్ ఉన్న నాయకుడు రాష్ట్ర అభివద్ధికి ఎంతో అవసరమన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో వ్యాపార వర్గాలు తీవ్రంగా నష్టపోయారన్నారు. తిరిగి అన్ని రంగాలు గాడిన పడాలంటే మార్పు అనివార్యమని చెప్పారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, నాయకులు కన్నెగంటి మురళీకష్ణ, అన్నాబత్తుని శ్రావణ్ కుమార్, ఈదర శ్రీనివాసరావు, కాకుమాను ఉపేంద్ర, మునిపల్లి దుర్గాప్రసాద్, గుమ్మడి ప్రసాద్, కొండా యాదవ్, పావులూరు రాంబాబు, రాము, పుల్లారావు, రాఘవేందరావు, తాజ్ భాష తదితరులు పాల్గొన్నారు.

టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు పట్టణంలోని టిడిపి, జనసేన కార్యాలయాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత టిడిపి కార్యాలయం లో పట్టణ పార్టీ అధ్యక్షుడు టి హరిప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. అలాగే బోస్ రోడ్డులోని జనసేన కార్యాలయంలో అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను నాదెండ్ల మనోహర్ కట్ చేశారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను మండల కేంద్రం దుగ్గిరాల పార్టీ కార్యాలయ ంలో శివాలయం, శివాలయం సెంటర్లో రైలుపేట అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న చోట కేక్ కట్ చేశారు.

ప్రజాశక్తి - మంగళగిరి : టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు టిడిపి యువనేత పద్మశాలి సాధికార సమితి సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. టిడిపి కేంద్ర కార్యాలయంలో 75 కేజీల కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పోలీస బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి టీడీపీ మండల కార్యాలయంలో తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా టీడీపీ,జనసేన పార్టీల నాయకులు కేక్ కట్ చేసి చంద్రబాబు కి పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలియజేసారు.

కుంచనపల్లిలో చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు

ఎమ్మెల్యే ఆర్కేకు అస్వస్థత

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అస్వస్థ తకు గురయ్యారు. శుక్ర వారం వైసిపి అభ్యర్థిని మురుగుడు లావణ్య నామి నేషన్ ర్యాలీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆర్కే వడదెబ్బకు గురయ్యారు. శనివారం చికిత్స నిమిత్తం గణపతి నగర్ లోని ఇందిరానగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో చేరారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యాధికారిని డాక్టర్ పి అనూష ఆయనకు వడదెబ్బ తగిలినట్లుగా నిర్ధారించి సెలైన్ ఎక్కించారు. ఇదే వైద్యశాలలో ఆయన ప్రస్తుతం విశ్రాంతిలో ఉన్నారు.

మేనిఫెస్టోలో సినీపరిశ్రమ ప్రస్తావన సూన్యం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎన్నికల మేనిఫెస్టోల్లో ఎపి సినీ పరిశ్రమకు మొండిచేయి చూపిస్తున్న రాజకీయపార్టీలకు సినిమా పరిశ్రమపట్ల ఉన్న నిర్లక్ష్యం తేటతెల్లమౌతుందని సినీ దర్శకులు దిలీప్ రాజా అన్నారు. తెనాలి మండలం పెదరావూరు స్టూడియోలో శనివారం జరిగిన 'మా-ఎపి' సభ్యుల సమావేశంలో దిలీప్ రాజా మాట్లాడుతూ వినోదపు పన్ను రూపంలో రాష్ట్రానికి అత్యధిక ఆదాయం సమకూరుస్తున్న సినీ రంగంపై వివక్ష చూపుతున్న రాజకీయ పార్టీలను దుయ్యబట్టారు. సినీ పరిశ్రమలో నటీనటులు, సాంకేతిక నిపుణుల ప్రభావం ఓటర్లపై ఎంతో ప్రభావం ఉంటుందని అన్నారు. రాజకీయ పార్టీలు ఈ విషయాన్ని విస్మరించడం శోచనీయమని అన్నారు. పరిశ్రమకు చెందిన కుటుంబాలు అలాగే తమ బంధుమిత్రుల కుటుంబాల్లో ఓట్లు లక్షల్లో వున్నాయన్నారు. పరిశ్రమ అభివద్ధిని పట్టించుకోని పార్టీలకు తమను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఎవరైతే సినీ పరిశ్రమతో చర్చలు జరిపి తమ సమస్యలను ఎజెండాల్లో ప్రకటిస్తారో ఆ పార్టీలకే సినీ పరిశ్రమ మద్దతు తెలపాలని కోరారు. సమావేశంలో' మా-ఎపి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఒంటికాలిపై రాజధాని రైతుల నిరసన

ప్రజాశక్తి - తుళ్లూరు : వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలా సర్వనాశనం చేసిందంటూ శనివారం రాజధాని ప్రాంతం వెంకటపాలెం రైతులు ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు.రైతు దీక్షా శిబిరం వద్ద ఉదయం గం 12 నుంచి గం 1 వరకు ఒంటి కాలిపై నిలబడ్డారు. అప్పు చేసి పప్పు కూడు.. అభివృద్ధి కుంటుబడి రాష్ట్రం దివాళా.. ఇదేం పాలన అంటూ మండిపడ్డారు. అభివద్ధి - సంక్షేమం కొనసాగించి భావితరాల భవిష్యత్తుకు భరోసా నిచ్చే నాయకుడిని ఎన్నుకుందాం.. అంటూ రైతులు, మహిళా రైతులు నినాదాలు చేశారు. కాగా రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ వారు చేస్తున్న దీక్షలు శనివారంతో 1587వ రోజుకు చేరాయి. తుళ్లూరు,నెక్క ల్లు, మందడం, అనంతవరం, వెంకటపాలెం తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి. అమరావతి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించి జై అమరావతి, బిల్డ్ అమరావతి - సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ నినదించారు.

నూతన చిత్రం షూటింగ్ ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలిరూరల్ :పట్టణానికి చెందిన దర్శకుడు కనపర్తి రత్నాకర్ దర్శకత్వంలో తీయబోతున్న నూతన చిత్రం షూటింగ్ సంగం జాగర్లమూడిలో ప్రారంభం కానుందని శనివారం రత్నాకర్ ప్రకటనలో తెలిపారు. శ్రీ కృష్ణా ఆర్ట్స్ బ్యానర్ పై చిత్ర నిర్మాణం జరుగుతుందని, అమిరినేని వెంకట్ ప్రసాద్, సాదు సుస్మిత, కన్నెగంటి రవి, కె ధీరజ్ నిర్మాతలని తెలిపారు.పేరు ఖరారు చేయని ఈ చిత్రంలో చైల్డ్ సూపర్ స్టార్ కేజీఎఫ్ ఫేమ్ లిటిల్ భాను, మాస్టర్ పుష్కర్, బెల్లంకొండ వెంకట్, ఆలపర్తి వేంకటేశ్వర రావు, సోమేష్, మధుకర్, వసంత యామిని, రాధ, గోముఖి తదితరులు నటిస్తున్నారన్నారు. డిఒపి గా వర ప్రసాద్ రెడ్డి, మేకప్ వేణు గోపాల్, ఆర్ట్ డైరెక్టర్ ఎం వెంకట్, స్టిల్స్ సి హెచ్ శేఖర్, అసోసి యేట్ డైరెక్టర్ రమణ, మునిపల్లి శ్రీకాంత్ ప్రొడక్షన్ మేనేజర్ గా పనిచేస్తున్నారన్నారు.

ఎఎన్‌యు ఐసెట్ ద్వారా 8 కోర్సులకు అవకాశం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఎంబీఏ ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు సెల్ఫ్ సపోర్ట్ విధానంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నిర్వహించే ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏఎన్ యు ఐసెట్ 2024) ద్వారా ఎనిమిది రకాల కోర్సులకు ప్రవేశాలు కల్పించనున్నట్లు శనివారం వివరాలను ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ జి. అనిత తెలిపారు. ఒక్క అర్హత పరీక్షతో ఎనిమిది రకాల కోర్సులలో నచ్చిన కోర్సును అందించ నున్నట్లు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం నుంచి ఎంబీఏ మేనేజ్మెంట్ విభాగాలకు ప్రత్యేకత ఉందన్నారు. ఈ కోర్సుల్లో ప్రతి ఏడాది ప్రవేశాలు గణనీయంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అన్ని కోర్సులకు అధిక ప్రాధాన్యత ఉందని ఉద్యోగ ఉపాధి రంగాల్లో వీటిల్లోని కోర్సులకు 100 శాతం అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఐసెట్ ద్వారా ఎంబిఎ జనరల్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడీస్, మీడియా మేనేజ్‌మెంట్, టూరిజం ట్రావెల్ మేనేజ్‌మెంట్, హ్యూమన్ రిసోర్స్ మెనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం ఉంటుందన్నారు.మే 9లోగా అభ్యర్థులు ధర ఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.750 అపరాధ రుసుముతో 19వ తేదీ వరకు, రూ.వెయ్యి రుసుముతో 26 వరకు అవకాశం ఉందన్నారు. వివరాలకు www.anu.ac.in వెబ్‌సైట్‌ను చూడాలని డాక్టర్ అనిత తెలిపారు. సందేహాలు ఉంటే అడ్మిషన్ల కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

నైపుణ్యాభివృద్ధితోనే ఉన్నతోద్యాగాలు

కెఎల్ వర్సిటీ సక్సెస్ మీట్‌లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్

3700 మందికి క్యాంపస్ సెలక్షన్‌లో ఉద్యోగాలు

40 అంతర్జాతీయ ఉద్యోగాలు,129 అంతర్జాతీయ ఇంటర్న్‌షిప్‌లు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

మీడియాతో మాట్లాడుతున్న న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్

2024 ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో బాగంగా కెఎల్ డీమ్డ్ యూని వర్శిటీలో 3700మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ ఛాన్సలర్ కోనేరు సత్యనారాయణ తెలిపారు. శనివారం వడ్డేశ్వరంలోని కెఎల్ వర్సిటీలో క్యాంపస్ ఎంపికల సక్సెస్ మీట్ నిర్వహించారు. ముఖ్య అతిధిగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి కృష్ణమోహన్ హాజర య్యారు. ముఖ్య అతిధిఎపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతు విద్యార్థులకు అత్యుత్తమ విద్యతో పాటు నైపుణ్యాల అభివృద్ధి కూడా అత్యవసరమని తద్వారానే అత్యధిక ప్యాకేజీలతో ఉన్నత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. తల్లి తండ్రుల ఆశయాలను నిలబెట్టేలా విద్యార్థులు ప్లేసెమెం ట్స్ సాధించడం గర్వకారణమని కొనియాడారు. సాంకేతిక విద్యా విధానంలో సజనత్మాకత, పరిశోధన సరళి అవసరమని, నాణ్యమైన విద్యా విధానం విద్యార్థులకు అందుబాటులో ఉండటం సంతోషకరమని అన్నారు. కె ఎల్ యూనివర్సిటీ లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని, ప్రపంచ స్థాయి మౌళిక వసతులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. గత 43 సంవత్సరా లుగా వేలాది మంది విద్యార్థులు ఇక్కడ చదివి దేశ విదేశాల్లో స్థిరపడ్డారని ఆయన ప్రశంసించారు. కెఎల్ క్యాంపస్ ప్లేసెమెంట్స్ పోస్టర్‌ను ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరించారు. అత్యధిక వార్షిక ప్యాకేజీ పొందిన విద్యార్థులకు ఆయన మెమోంటోలను అందచేశారు. యూనివర్సిటీ ఛాన్సలర్ కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ గత 4 దశాబ్దాలుగా కె ఎల్ విద్యా సంస్థ సాధించిన ప్రగతిని వివరించారు. 2005 వ సంవత్సరం నుంచి 18 సంవత్సరాలుగా 100శాతం ప్లేసెమెంట్స్ సాధిస్తున్నామని చెప్పారు. ఉద్యోగాలు పొందిన వారిలో 40 మందికి అంతర్జాతీయ, 129 అంతర్జాతీయ ఇంటర్న్ షిప్‌లు ఉన్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా 400కి పైగా ప్రముఖమైన కంపెనీలతో భాగస్వామ్యం ద్వారా నమోదైన అత్యధిక ప్యాకేజీ న్యూటానిక్స్‌లో వార్షిక జీతం 50.57 లక్షలని వివరించారు. గూగుల్, మైక్రోసాప్ట్, సిస్కో, జెపి, మోర్గాన్, ఇంటెల్ వంటి అంతర్జాతీయ గ్లోబల్ దిగ్గజాలు ఉన్నాయన్నారు. మైక్రో సాఫ్ట్ కార్పోరేషన్, సర్వీస్ నౌ, సిస్టం మాట్రిక్స్, సి.నెట్ కార్పోరేషన్ వంటి పలు కంపెనీలలో ప్రఖ్యాత కంపెనీలు తమ విద్యార్థులకు లాభదాయకమైన ఉద్యోగంతో పాటు ఇంటర్న్‌షిప్ ఆఫర్‌లను అందించాయన్నారు. కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థ సారధివర్మ, ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు , స్టూడెంట్స్ ప్రోగ్రెషన్, నైపుణ్యాల అభివద్ధి డీన్ డాక్టర్ ఎ. శ్రీనాధ్, ప్లేసెమెంట్స్ విభాగం డీన్ డాక్టర్ ఎన్.బివి. ప్రసాద్, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య స్కూల్లో ప్రోగ్రామ్ ఫర్ ఎక్సలెన్స్

ప్రజాశక్తి-గుంటూరు

శ్రీచైతన్య స్కూల్ గుంటూరు, ప్రకాశం జిల్లాల ఎజిఎం డాక్టర్ నూతలపాటి అంజయ్య ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ ఫర్ ఎక్సలెన్స్‌లో భాగంగా వంద ఎక్కాల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా రీజనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన 24 బ్రాంచిలకు చెందిన విద్యార్థులకు స్థానిక నవభారత్ నగర్‌లోని శ్రీచైతన్య బ్రాంచిలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో లక్ష్మీపురం బ్రాంచికి చెందిన 5వ తరగతి విద్యార్థినులు మేధ నాగబృహతి మొదటి స్థానాన్ని, లాలస రెండో స్థానాన్ని సాధించారు. పొన్నూరు బ్రాంచికి చెందిన నాల్గవ తరగతి విద్యార్థి లిఖిత్ మూడో స్థానంలో నిలిచాడు. యశ్విత, వెంకటలోకేష్, అమన్, రషీద్‌లు ప్రోత్సాహక బహుమతులు పొందారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులకు అంజయ్య పతకాలు, ప్రశంసాపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఎ.శైలజ, నర్మద, మాధురి, అరుంధతి, భాష పాల్గొన్నారు.

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో అంజయ్య, తదితరులు

ఈవీఎంల తరలింపు ప్రక్రియ ట్రయల్ రన్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సార్వత్రిక ఎన్నికలు-2024 నిర్వహణలో భాగంగా శనివారం జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి ఈవీఎంల తరలింపు, పోలింగ్ స్టేషన్ల వారీగా సిబ్బందిని ఆర్టీసీ బస్సులలో తరలింపును ప్రత్యక్షంగా పరిశీలించి ఎన్ని బస్సులు అవసరం అవుతాయో ఎన్ని స్కూలు బస్సులు అవసరమవుతాయి అనే అంశాన్ని క్షుణంగా పరిశీలించి మార్క్ ట్రయల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం ఈవీఎం నోడల్ అధికారి అజయ్ కుమార్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాస్, ఆర్టీవో పరంధామరెడ్డి పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈవిఎంల తరలింపు ప్రక్రియ పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ఉధృతంగా అభ్యర్థుల ప్రచారం

వీక్షణం

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఉధృతంగా జరుగుతోంది. ఒక వైపు నామినేషన్ల పర్వం కొనసాగుతుండగా మరో వైపు అభ్యర్థులు ఇంటింటి ప్రచారం, వీధుల్లో సభలు, సమావేశాలు,ఆత్మీయ భేటీలను వేగిరపర్చారు. పార్లమెంటు అభ్యర్థులు ఉదయం ఏడు గంటల కల్లా ప్రచారంలోకి వెళ్తున్నారు. అసెంబ్లీ అభ్యర్థులు ఉదయం 8 గంటల కల్లా గ్రామాలు, వార్డుల్లోకి పరుగులుపెడుతున్నారు. ఎండ తీవ్రతవల్ల మధ్యాహ్నం 2 గంటల నుంచి నాలుగు గంటల మధ్య కొంత మంది విశ్రాంతి తీసుకుంటున్నారు. రాత్రి 10 గంటల తరువాత ప్రచారం ముగించుకుని ఆ తరువాత సామాజిక వర్గాలు, కుల సంఘం నాయకులతో మంతనాలు చేస్తున్నారు. ఈసారి ఓటర్లను ఆకట్టుకోవడం కన్నా కొంత మంది అభ్యర్థులు ఇతర పార్టీలకు చెందిన వారికి తాయిలాలతో గాలం వేస్తున్నారు. ఇతర పార్టీలకు చెందిన కొన్ని సామాజిక తరగతుల నాయకులుగా చలామణిలో ఉన్న వారిని పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పుతున్నారు. ఇప్పటికే సొంత పార్టీలో ఉన్న నేతల కన్నా ప్రత్యర్థిపార్టీల వారి కోసం వెంపర్లాడుతున్నారు. మరో వైపు నామినేషన్ల దాఖలు రోజే భారీగా ఖర్చు పెడుతున్నారు. డబ్బు, మద్యం పంపిణీ విచ్చలవిడిగా పంపిణీ చేస్తున్నారు. కొంతమందికి గృహోపకరణాలకు సంబంధించిన కూపన్లు అందిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో వాకింగ్ ట్రాక్‌లు, పార్కులను సందర్శిస్తున్నారు. కొంత మంది అభ్యర్థులు పాదయాత్రగా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తుండగా మరికొంత అభ్యర్థులు వాహనంలో రోడ్‌షోలకు పరిమితం అవుతున్నారు. గుంటూరు లోక్‌సభ పరిధిలో వైసిపి నుంచి కిలారి రోశయ్య, టిడిపి నుంచి పెమ్మసాని చంద్రశేఖర్, ఇండియా వేదిక నుంచి సిపిఐ అభ్యర్థి జంగా అజయ్‌కుమార్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రచారంలో పెమ్మసాని ఇప్పటికే చాలా నియోజకవర్గాల్లో తొలివిడత ప్రచారం పూర్తి చేశారు. నర్సరావుపేటలో టిడిపి అభ్యర్థి లావు కృష్ణదేవరాయులు, వైసిపి నుంచి పి.అనిల్‌కుమార్, కాంగ్రెస్ నుంచి అలెగ్జాండర్ ముమ్మర ప్రచారం చేస్తున్నారు. అసెంబ్లీ అభ్యర్థులంతా జిల్లాలో తమ ప్రాంతాల్లో ప్రచారంలో నిమగ్నం అయ్యారు. వైసిపి తరుపున సిఎం జగన్ ఇప్పటికే పల్నాడు, గుంటూరు జిల్లాలో తొలి విడతగా బస్సు యాత్ర చేశారు. వినుకొండ, నర్సరావుపేట, పిడుగురాళ్ళ, సత్తెనపల్లి, తాడికొండ, పత్తిపాడు, గుంటూరు తూర్పు, పశ్చిమ, మంగళగిరి నియోజకవర్గాల్లో ఆయన పర్యటన జరిగింది. బస్సు యాత్రకు భారీగానే జనసమీకరణ జరిగింది. టిడిపి తరుపున పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఇప్పటికే జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో పర్యటించారు. రా కదలిరా సభలకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆపార్టీలో ఉత్సాహం కన్పిస్తుంది. గురజాల, పెదకూరపాడు, సత్తెనపల్లి, తెనాలి, వేమూరు,రేపల్లే, బాపట్ల, పత్తిపాడు, తాడికొండ నియోజకవర్గాల్లో ఆయన నిర్వహించిన సభలకు ప్రజా స్పందన బాగుందని ఆ పార్టీ అభ్యర్థులు గెలుపుపై ధీమాతో ఉన్నారు. ఇండియా వేదిక నుంచి ఇప్పటికే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పి.మధు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పలు నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించారు. జన సేననుంచి ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తెనాలి సభలో పాల్గొన్నారు. ఆయన పర్యటనకు భారీగా ప్రజలు తరలివచ్చారు.

(ఎ.వి.డి.శర్మ)

అట్టహాసంగా విడదల రజని నామినేషన్

హాజరైన ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, ఏసురత్నం, ఎమ్మెల్యేలు రోశయ్య, మద్దాలి గిరి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం వైసిపి అభ్యర్థిగా విడదల రజని శనివారం నామినేషన్ దాఖలు చేశారు. కార్పొరేషన్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి ఆమె నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యేలు కిలారి రోశయ్య, మద్దాలి గిరి, డిసిసిబి చైర్మన్ లాల్‌పురం రాము తదితరులు హాజరు అయ్యారు. అంతకుముందు చంద్రమౌళినగర్‌లోనిపార్టీ కార్యాలయం నుంచి ఆమె ర్యాలీగా కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకున్నారు. వైసిపి కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గ ప్రజలు భారీగా తరలివచ్చారు. కొరిటెపాడు, లాడ్జిసెంటర్, తాలూకా పోలీస్ స్టేషన్, శంకర్‌విలాస్ సెంటర్, ఏసీ కాలేజీ, హిందూ కాలేజి సెంటర్ మీదుగా నగర కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకున్నారు. ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. కొరిటెపాడు సెంటర్‌లో 18వ వార్డుకు చెందిన మార్వాడీలు వస్త్ర కిరీటాన్ని మంత్రికి సమర్పించారు. ఈ సందర్భంగా విడదల రజని మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్లపాలనలో సంక్షేమ పథకాల అమలు ద్వారా ప్రతి పేద కుటుంబాన్ని తమ ప్రభుత్వం ఆదుకుందన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం విషయంలో సరికొత్త సంస్కరణలు తీసుకొచ్చిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్ అని కొనియాడారు. ఇంటి వద్దకే వైద్యం, ఇంటివద్దకే ప్రభుత్వ సేవలు తీసుకొచ్చి పరిపాలనలో ఒక విప్లవాన్ని సష్టించామన్నారు. ఎస్‌సి,ఎస్.టి.బిసి,మైనార్టీలకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని తెలిపారు.

గుంటూరు లో ర్యాలీగా వస్తున్న విడదల రజని

చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు జన్మదినం సందర్భంగా స్థానిక బృందావన్ గార్డెన్స్ టిడిపి కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి పార్లమెంటరీ కార్యాలయంలో శనివారం పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా కేక్‌ను కట్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా 'లాంగ్ లివ్.. లాంగ్ లివ్ చంద్రబాబు' అంటూ పార్టీ అభిమానులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం తూర్పు నియోజకవర్గంలోని 15వ డివిజన్లో సుమారు 200 మంది వైసీపీ నాయకులు శనివారం టిడిపిలో చేరారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ ద్వారా ప్రజలకు మేలు చేసే బాధ్యత మాదేనని చంద్రశేఖర్ తెలిపారు. పెమ్మసాని, నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరగగా, టిడిపి ప్రజా సంక్షేమ కార్యక్రమాల నుంచి పార్టీలోకి వస్తున్నట్లు కార్యకర్తలు తెలిపారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ డివిజన్లో రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయని, తాగునీటి సమస్యతో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని ఆయన గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ ద్వారా ప్రజలకు మేలు చేయడమే గాక రోడ్లు తాగునీరు, డ్రైనేజీ తదితర సమస్యలను పరిష్కరించే బాధ్యత తాము తీసుకుంటామని ఆయన తెలిపారు. నియోజకవర్గ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి నసీర్ అహ్మద్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలో ఉండగా ముస్లిం మహిళలు ధైర్యంగా ఉండేవారని తెలిపారు. సంక్షేమ పథకాలతో పాటు శిక్షణా కేంద్రాలు తదితర కార్యక్రమాలతో చంద్రబాబు ఆదుకున్నారని గుర్తు చేశారు. జగన్ చెప్పిన మోసపు అబద్ధాలు నమ్మి ఓట్లేసిన ప్రజలను ఐదేళ్లుగా అష్ట కష్టాలు పెడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నంబూరు సుభాని, గుంటూరు నగర టిడిపి అధ్యక్షుడు దేగల ప్రభాకర్, మాజీ డిప్యూటీ మేయర్ షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో కేక్ కటింగ్‌లో పాల్గొన్న పెమ్మసాని తదితరులు